గణపతి మండపాలకు క్యారమ్ బోర్డుల పంపిణీ




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

గణేష్ నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన సిపి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 242 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 29 ఆగస్టు 2025

# నాస్తిక మహిళా శక్తి శారదమ్మ



## శాస్త్రీయ సమాజ నిర్మాణ స్ఫూర్తి శారదమ్మ



**వరంగల్,ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాల నిర్మూలన, శాస్త్రీయ ఆలోచనా విధానం, సమానత్వం అనే లక్ష్యాలను వ్యాప్తి చేయాలనే ఉద్దేశంతో డాక్టర్ జయగోపాల్ 1972లో భారత నాస్తిక సమాజం (Atheist Society of India)ను స్థాపించారు. భా.నా.స స్థాపనలో కీలక పాత్ర పోషించిన జయగోపాల్ సహచరి శారదమ్మ జీవితం అనేది సాదాసీదా కుటుంబ జీవితం కాదు అది పోరాటాలతో, త్యాగాలతో, సేవా ధర్మంతో నిండిన ఒక నిరంతర ప్రయాణం. డా. జయగోపాల్ జీవితాంతం తోడుగా నిలిచి, ఆయన రాసిన పుస్తకాల ప్రచురణలో, సమాజంలో నాస్తికత మరియు శాస్త్రీయ దృక్పథం వ్యాప్తిలో, కార్యక్రమాల నిర్వహణలో చాలా కృషి చేశారు.శారదమ్మ బాల్యం కష్టాల మధ్య గడిచింది. ఆర్థికంగా బలహీనమైన కుటుంబంలో జన్మించారు. ఆకలి, అడ్డంకులు ఇవన్నీ ఆమె చిన్నతనంలోని సహచరుల్లా వెంటాడేవి. కానీ ఈ పేదరికం ఆమె హృదయాన్ని బలంగా చేసింది. కేవలం 15 ఏళ్ల వయసులోనే, సమాజపు ఆంక్షలను లెక్కచేయకుండా, డా. జయగోపాల్ గారిని ప్రేమించి వివాహం చేసుకున్నారు. ఆ కాలంలో ప్రేమ వివాహం ఒక విప్లవమే. ఆయన నాస్తికుడు అని తెలిసినా, ఆ ఆలోచనల పట్ల గౌరవంతో, ఆమె కూడా ఆ భావజాలాన్ని స్వీకరించారు. ఆ నిర్ణయం అంత సులభం కాదు ు కుటుంబ సహాయం లేదు, ఆర్థిక బలం లేదు. కానీ పరస్పర విశ్వాసం, ధైర్యం మాత్రమే వారికి తోడుగా నిలిచాయి. **భర్తే గురువు...** వివాహానికి ముందు చదువుకోలేకపోయినా, పెళ్లి తర్వాత జయగోపాల్ ఆమెకు అక్షరాలు నేర్పారు. ఒకప్పుడు అక్షరాలే తెలియని ఆమె, కొద్ది కాలంలోనే పత్రికలు, పుస్తకాలు చదివి చర్చించే స్థాయికి ఎదిగారు. భర్త రాసిన పుస్తకాలు, వ్యాసాలు, పత్రికలు అన్నింటిలోనూ ఆమె సూచనలు, సహకారం ఉండేది. ఇంటిపనులే కాక, ప్రచురణలు, ఆర్థిక వ్యవహారాలు, సమావేశాల ఏర్పాట్లలోనూ ఆమె ప్రధాన భాగస్వామిగా నిలిచారు. **జయగోపాల్‌కు అచంచల మద్దతు...** వివాహానంతరం శారద ఎదుర్కొన్న జీవితం అంత సులభం కాదు. పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, రోజువారీ జీవిత పోరాటం - ఇవన్నీ ఆమెను పరీక్షించాయి. అయినా, ఒక్కసారి కూడా వెనుదిరగలేదు. భర్త పుస్తకాలు రాయడం, వాటిని ప్రచురించడం, నాస్తిక సంఘ కార్య కలాపాలు - వీటన్నింటికీ ఆర్థిక సహాయం అందించడానికి ఆమె ఎన్నో మార్గాలు అన్వేషించారు. కుటుంబాన్ని నడపడానికి ఆమె స్వయంగా కిరాణా షాపు నడిపారు, చెప్పల షాపు కూడా నిర్వహించారు. ఈ శ్రమ, త్యాగమంతా ఉద్యమ నాయకుడైన ఆమె భర్త యొక్క స్వప్నం నిలబెట్టడానికే. ఒక నిశ్శబ్ద సహాయకారిగా ఎప్పుడూ నిలిచారు. ఒక సారి కూడా ఫిర్యాదు చేయలేదు. నలుగురు పిల్లలను ఎంతో కష్టాల మధ్య పెంచుతూ, వారిని సమాజంలో మంచి స్థానానికి చేర్చారు. శారద గారికి కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగావకాశం వచ్చింది. కానీ ఆమె ఆ ఉద్యోగాన్ని తిరస్కరించారు. ఎందుకంటే తన పిల్లల భవిష్యత్తు, కుటుంబ అవసరాలు, అలాగే భారత నాస్తిక సమాజం కార్యక్రమాలకు సమయం ఇవ్వడం ఆమెకు ముఖ్యమని భావించారు. **సమాజమార్పు కోసం నిరంతర కృషి** ..జీవితంలో ఎన్నో కష్టాలు, ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ, ఆమె మనసు మాత్రం ఎప్పుడూ పెద్దదే. మాటలలోనైనా, చేతలలోనైనా ఎవరికైనా తోడుగా ఉండేందుకు ఎల్లప్పుడూ ముందుండేది. తన ఇల్లు ఎప్పుడూ ఒక సహాయ కేంద్రంలా ఉండేది. ఇంటికి ఎవరు వచ్చినా అందరికీ ఆమె ఆప్యాయత, ధైర్యం, సలహా అందించేవారు. వారిని భోజనం చేయకుండా వెళ్ళనిచ్చేవారు కాదు. వృద్ధులు అయినా, చిన్న పిల్లలైనా ు ప్రతి ఒక్కరికి సమానంగా గౌరవం, ప్రేమ చూపించేది. అది శారదమ్మ ప్రత్యేకత, మంచితనానికి నిదర్శనం ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు వరదల బాధితులకు ఆర్థిక సహాయం, వస్త్ర సహాయం అందించడంలో ముందుండేవారు. సమాజంలోని ఇతరులను కూడా ప్రేరేపించేవారు. మూఢనమ్మకాల నిర్మూలనకై మంత్రాలు, తాంత్రిక మాయలతో ప్రజలను మోసం చేసే వారిని నిలదీసేవారు. “జ్ఞానం చీకటిని తొలగిస్తుంది” అనే నమ్మకంతో గ్రామాల్లో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసేవారు. మహిళల హక్కుల కోసం పోరాటం చేసారు. కట్న వేధింపులకు గురైన మహిళలకు సహాయం చేసి, పోలీసు స్టేషన్‌వరకు వెళ్లి వారిని రక్షించేవారు. బాధలో ఉన్న ప్రతి మహిళకు ధైర్యం చెప్పేవారు. ఒకసారి విశాఖపట్నం జిల్లాలో మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ 1977లో నిర్వహించిన సమావేశంలో, ఆమె ధైర్యంగా నిప్పులపై నడిచారు. ప్రజలు దీన్ని ఒక అద్భుతం అని, బాబాలు మాత్రమే చేయగల పని అని నమ్మేవారు. కానీ శారద గారు ఇది మాయ కాదని, దీని వెనక శాస్త్రీయ కారణం ఉందని ఆమె ప్రత్యక్షంగా నిరూపించారు.శారదమ్మ “భారత నాస్తిక సమాజం మహిళా విభాగం” లో కీలక పాత్ర పోషించారు. ఆమె కేవలం ఒక సభ్యురాలిగా కాకుండా, అధ్యక్షురాలుగా కూడా నిలిచారు. సమాజంలో మహిళలు కూడా ఆలోచించగలరని, నిర్ణయాలు తీసుకోగలరని ఆమె తన జీవన విధానంతో నిరూపించారు. ఆమె నాస్తిక మహిళా సంఘాన్ని ముందుండి నడిపిస్తూ, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలు ఎక్కువగా మూఢ విశ్వాసాల బారిన పడతారని భావించి, వారిని చైతన్యపరిచే కార్యక్రమాలను విస్తృతంగా చేశారు. ఆమె దృఢసంకల్పం వల్ల నాస్తిక మహిళా సంఘం ఒక బలమైన వేదికగా మారింది. ఎంతో మంది మహిళలు ముందుకు వచ్చారు. శారద డా. జయగోపాల్ తో కలిసి పుట్టపర్తి సాయిబాబా మోసాలను బహిర్గతం చేయడానికి పుట్టపర్తికి వెళ్లారు. వారి లక్ష్యం - ఆధ్యాత్మిక ముసుగులో ప్రజలను మోసం చేస్తున్న నిజాలను ప్రజల ముందుకు తీసుకురావడం. వారు అక్కడికి చేరకముందే పోలీసులు వారి బస్సును ఆపి వారిని వెనక్కి పంపించారు. దీనివల్ల సభ జరగకపోయినా, శారద ధైర్యసాహసాలు ఆ సంఘటనలో స్పష్టంగా కనిపించాయి. ఒక అచంచల సహచరి డాక్టర్ జయగోపాల్ కు శారద కేవలం భార్య మాత్రమే కాదు ఒక స్నేహితురాలు, సహచరి, సహాయకారి. ఆయన రచనల వెనుక ఉన్న నిశ్శబ్ద శక్తి ఆమె. భారత నాస్తిక సమాజాన్ని బలపర్చడంలో, ఆయన ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆమె పాత్ర అపారమైనది. కుటుంబాన్ని నడిపించడానికి ఆమె చేసిన త్యాగాలు, చూపిన సహనం అమూల్యమైనవి. జీవితంలో ఎన్నో కష్టాలు ఎదురైనా, భర్తకు అండగా నిలబడి, పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కష్టాలు భరించారు. ఒకవైపు భర్తకు సాహిత్య సహచరిగా తోడుగా ఉంటే, మరోవైపు తల్లిగా తన పిల్లల పట్ల అపారమైన ప్రేమ చూపారు. భానాస స్థాపన నుండి 2010 వరకు మూఢనమ్మకాల నిర్మూలన కోసం శారద గారు అహర్నిశలూ కృషి చేశారు. అనంతరం అనారోగ్యం బారిన పడినప్పటికీ, ఇంటి వద్ద నుంచే తనకు సాధ్యమైనంత వరకు ఆ ఉద్యమానికి అండగా నిలిచారు. 29 ఆగస్టు 2020న కరోనా కారణంగా ఆమె కన్నుమూసినా, శారద గారి జ్ఞాపకాలు, ఆమె త్యాగం, సేవ, అచంచల మనోబలం ఎప్పటికీ మర్చిపోలేము. ఆమె ఒక ఆలోచన, ఒక శక్తి, ఒక ప్రేరణ. ఆమె లేకపోయినా, ఆమె త్యాగాలు ఎప్పటికీ జయగోపాల్ పుస్తక రచనల్లో వెలుగుతూనే ఉంటాయి.డాక్టర్ జయగోపాల్ పేరు వినబడేంతకాలం, ఆయన రాసిన పుస్తకాలు చదవబడేంతకాలం, ఆయన ఆలోచనలు నిలిచేంతకాలం శారద గారి జ్ఞాపకం కూడా అంతే వెలుగుతుంది. జయగోపాల్ గారిని ఎప్పటికీ మరువలేము, అలాగే శారద గారినీ మరవలేం. జయగోపాల్ ప్రస్తావన వచ్చేంత కాలం శారద ప్రస్తావన కూడా వస్తుంది.



- (ఆగస్టు 29 శారదమ్మ 5వ వర్ధంతి సందర్భంగా)
జె. స్వప్న శారద సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్



కుబుంబ వివరాలు..
పథకాల నమోదు
అందరికీ లబ్ది కలిగేలా
పథకాల రీ డిజైన్
అధికారులతో
ఉన్నతస్థాయి సమీక్షలో
సిఎం చంద్రబాబు

# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

**అమరావతి,ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో మిగతా2లో...

## గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం



మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం
ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి
కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే
అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు
వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే



**హైదరాబాద్,ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో మిగతా2లో...

విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన 2లో సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో కెటిఆర్ పర్యటన

# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

(మొదటి పేజీ తరువాయి)

సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే పథకాలను రీ–డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించుకుంటున్నారంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

**హైదరాబాద్,ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పాఠ శాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది.నల్లగొండ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల,కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు– విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజ లు బయకు రాకూడదని అధికారులు సూచించారు. వర్ష ప్రభావం కారణంగా కామారెడ్డి జిల్లా లోని అన్ని విద్యాసంస్థలకు ఆగస్టు 29, 30 వరకు సెలవులు ప్రకటించినట్లు– ప్రభుత్వం తెలిపిం ది. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సెలవులను మరో రెండు రోజులు పొడి గించింది. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు బంద్ కానున్నాయి.సిద్దిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

# అల్పపీడనంతో అతలాకుతలం

**నిజామాబాద్,ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** అల్ప పీడన ప్రభావం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను భారీ వర్షం అతలాకుతలం చేసింది. రెండు రోజుల పాటు ఏకధాటిగా కురుస్తూనే ఉంది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ క్రమంల పాఠశాలలకు ప్రభుత్వం సెలవుప్రకటించింది. రెండు రోజుల పాలు సెలవులు ప్రకటించారు. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కామారెడ్డి పట్టణం నీట మునిగింది. లోతట్టు– ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరింది. దీంతో జిల్లా జలదిగ్బంధనంలో ఉంది. అలాగే నిజామాబాద్ నుంచి హైదరాబాద్ కు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారులన్నీ జలమయ మయ్యాయి. ఉరుములు, మెరుపులతో మొదలైన వర్షం క్రమంగా భారీ వర్షంగా మారింది. దీంతో నగరం దాదాపు జలమయం అయింది. దీంతో భారీగా వరద నీరు చేరి రోడ్లు చెరువులను తలపించాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి భారీగా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో బయటకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు–పరిసర ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకురావొద్దని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అదేవిధంగా తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయిదావేశారు. శుక్రవారం జరగాల్సిన పరీక్షలను యథాతథంగా నిర్వహిస్తామని వెల్లడించారు. శ్రీరామ్ సాగర్ కు ఎగువ నుంచి వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు లోతట్లు– ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపరింటెండెంట్ జగదీష్ హెచ్చరికలు జారీ చేశారు.

# ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

**హైదరాబాద్,ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఉద్యోగలు తరచూ ఆలస్యంగా విధులకు రావడంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో తన మంత్రిత్వ శాఖ పరిధిలోని శాఖలు, కార్పోరేషన్ల ఉద్యోగుల హాజరుపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.40 వరకు కూడా తమ విధులకు హాజరుకాక పోవడంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరుకాని ఉద్యోగుల నుండి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఉద్యోగులంతా ఉదయం 10.30 గంటలకు వరకు విధులకు హాజరుకావాలని, హాజరుకాని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉద్యోగులంతా రైతులకు అందుబా టులో ఉండేవిధంగా పనిచేయాలని, రైతులకు కావాల్సిన టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని, పంటలు తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. యూరి యా పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. రాష్ట్రానికి వస్తున్న యూరియాను డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాల వారిగా కేటాయించాలని, అలాగే నిన్న జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం వివరాలు త్వరగా సేకరించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపిని ఆదేశించారు.

# 20 ఏళ్లలో ఎప్పుడూ ఇంతటి వర్షం చూడలేదు

**● ముంపు ప్రాంతాల్లో హరీష్ రావు పర్యటన**



**సిద్దిపేట,ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత 20 సంవత్సరాలలో సిద్దిపేటలో ఇలాంటి వర్షం ఎప్పుడు పడలేదని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలో కురిసిన వర్షాలకు కోమటి చెరువు నాల వరద ఉధృతికి గురైన ముంపు ప్రాంతాలు శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయి లో పర్యటించి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను, మున్సిపల్ అధికారులను హరీష్ రావు ఆదేశించారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. తొగుట మండలంలో 20 సెంటీమీటర్ల వర్షం పడి ప్రజలు ఇబ్బంది పడ్డారని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ తొలిగించామని, నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం వాగు, మందపల్లి వాగు వైపు నీళ్లు మళ్లించామని తెలియజేశారు. భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా చర్యలు చేపట్టాలో ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు చేయాలని సూచించడం జరిగిందని, ప్రజలు కూడా సహకరించాలని నాలాలు కబ్జాలు చేసి సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు కట్టడం వల్ల ఇలాంటి ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు. నాలాలు కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకున్నాక వరదలు వస్తే బాధపడితే ఎలా? అని లోతట్టు– ప్రాంతాలలో తక్కువ ధరకు వస్తున్నాయని ఇల్లు నిర్మాణం విషయంలో ప్రజలు ఆలోచించు కోవాలని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మించుకోకూడదని చెప్పారు. లోతట్టు– ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పరవేక్షణ చేయాలని సూచించారు.

# గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

(మొదటి పేజీ తరువాయి)

లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ– సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.సిఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డిఎస్ఏ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ– చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశాక మొత్తం కూలిపోతే.. గ్రామాలు కొట్టు–కు పోతాయని, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# వర్ష నష్టాలపై ప్రాథమిక అంచనా వేయండి

**● నష్టాలపై నివేదికలు వెంటనే అందచుయండి**

**● సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ సూచన**

**హైదరాబాద్,ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ ఉప మరియు అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు– ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు– జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సి.ఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖ కు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటు–ంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్ గ్రేషియా ను అందచేయాలని అన్నారు.గౌరవ ముఖ్యమంత్రివర్యులు పూర్తి స్థాయిలో సమీక్షించనున్నందున సంబంధిత శాఖలన్ని వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.

# సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో కెటిఆర్ పర్యటన




**సిరిసిల్ల,ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇంత అవస్థలు పడుతుంటే సిఎం రేవంత్ రెడ్డికి పట్టింపులే నట్లుగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. దోమకొండ చెరువు తెగిపోయి కామారెడ్డి రాకపోకలు నిలిచిపో యా యని అన్నారు. కెటిఆర్ సిరిసిల్లలో మీడియాతో మాట్లా డుతూ.. రోమ్ నగరం తగలపడు తుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించి నట్లుగా ఉందని, వరదలు ముంచెత్తు తుంటే మూసీ సుందరీకరణ గురించి, ఒలింపిక్స్ క్రీడల గురించి సమీక్ష చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో ఖమ్మంలో వరదలు వస్తే కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పనిచేయక పోయినా.. అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షనా.. అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం కేటీ–ఆర్ మీడియాతో మాట్లాడారు. రాబోయే నాలుగు రోజుల పాటు– వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. ప్రస్తుతం పంట నష్టం ఎంత జరిగింది..? ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది..? ఎంత మంది విపత్తుల్లో ఉన్నారు..? అని చూడడం ముఖ్యమా అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో వరదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్‌లను పంపి సామాన్యుల ప్రాణాలను కాపాడడం జరిగింది. ఇవాళ మన రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లు బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాయి. ఇంకా ఎక్కడెక్కడ్నో తిరుగుతున్నయ్ తప్ప సామాన్యులకు అందుబాటులో లేవు. ఖమ్మంలో వరదలు వస్తే పట్టించున్న నాథుడు లేడు. ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు హెలికాప్టర్‌ను పంపలేదు. చివరకు ఇవాళ నర్మాలలో చిక్కుకున్న ఐదుగురిని ఎన్డీఆర్ఎఫ్ హెలికాప్టర్ వచ్చి కాపాడింది. ఒక వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. కొంత ఆస్తి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. కూలిపోయిన ఇండ్లకు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని కేటీ–ఆర్ పేర్కొన్నారు. వరద బాధితులకు ఆహారం, వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తాం. రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని కేటీఆర్ తెలిపారు.

# కామారెడ్డి వరద ప్రాంతాల్లో మంత్రి సీతక్క పర్యటన

**● స్థానిక ప్రజలతో మాట్లాడి పరిస్థితి సమీక్ష**

**● బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆదేశం**

**కామారెడ్డి,ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికి అవసరమైన సాయం అందించాలన్నారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్టర్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. వరుసగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా ముంపునకు గురైన కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీని మంత్రి స్వయంగా



పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వం, అధికారుల అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని, వరద ముంపులో చిక్కుకున్న చాలామందిని రక్షించామనిసీఎం గారు వర్షాలు వరదల మీద వరుస సమీక్షలు నిర్వహిస్తూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని గైడ్ చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా క్లౌడ్ బరస్ట్ జరగటం వల్ల వరద ఉధృతి పెరిగిందని, వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తున్నామని బాధితులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటు–ందన్నారు. ప్రభుత్వం వరద బాధితులకు స్థానిక అధికారుల ద్వారా ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని ప్రకృతి విపత్తుల సమయంలో రాజకీయాలు చేయకుండా ఎవరికి తోచినట్టు–గా వారు బాధితులకు అండగా ఉండాలని, లోతట్టు– ప్రాంతాల ప్రజలు దయచేసి పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని కోరారు. ఎలాంటి విపత్కాల పరిస్థితులు తలెత్తిన ఎదుర్కునేందుకు ప్రభుత్వ యంత్రాంగమంతా సిద్ధంగా ఉందన్నారు.

# అన్నదాతలను హరి గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ములుగు జిల్లా రైతులకు యూరియా అందించండి : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్



**ములుగు, ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా వ్యాప్తంగా రైతులకు సకాలంలో యూరియా అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం మధ్యలో రైతులు క్యూలైన్లలో నిలబడి ఒక్క బస్తా యూరియా కోసం అరిద్దోసలు పడాల్సిన దుస్థితి కాంగ్రెస్ పాలనలో నెలకొన్నదని ఆయన విమర్శించారు.రైతుల కష్టాలు పట్టించుకోకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోక యూరియా నిల్వలను భద్రపరచకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని లక్ష్మణ్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. “ఆనాటి కాంగ్రెస్–తెలుగుదేశం ప్రభుత్వాల్లో రైతులు ఎరువుల కోసం లైన్లలో చెప్పులు పెట్టి నిల్చిన పరిస్థితి మళ్లీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది” అని గుర్తుచేశారు. రాష్ట్ర మంత్రులు యూరియా కొరత లేదని, రైతులు క్యూలైన్లలో లేరని సిగ్గులేకుండా చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. “ములుగు జిల్లా సహా రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎరువుల షాపుల ముందు బారులు తీరుతూ లైన్లలో నిలబడి ఉన్నా, ఈ ప్రభుత్వానికి కనిపించదా?” అని ప్రశ్నించారు.కేసీఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం గా చరిత్ర సృష్టించిందని, యూరియా నిల్వలను ముందుగానే ఉంచి రైతులను రారాజులుగా నిలబెట్టిందని లక్ష్మణ్ బాబు ప్రశంసించారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట యమకి ంకరులుగా మారిందని అన్నారు.అకాల వర్షాలతో పంటలు నష్టపోతున్న రైతులకు నష్టపరిహా రం ఇవ్వకుండా, యూరియా కూడా సకాలంలో అందించ లేని పరిస్థితి ఏర్పరిచిన కాంగ్రెస్ ప్రభుత్వా నికి రైతులు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరిం చారు.రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంటు వంటి రైతు సంక్షేమ పథకాలను కొనసా గించడంలో విఫలమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, యూరి యా అందక రైతుల ను ఇబ్బందులకు గురిచేస్తోం దని విమర్శించారు. “ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని అన్నం పెట్టే రైతులకు యూరియా సకాలంలో అందించాలి. లేనిపక్షంలో రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడించక తప్పదని” అని కాకులమర్రి లక్ష్మణ్ బాబు హెచ్చరించారు.

---

# ట్రాన్స్జెండర్లు ఆత్మ గౌరవంతో జీవించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



### ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం ఉంటుంది

**హన్మకొండ ఆగస్టు 28 (పిసిడబ్ల్యు న్యూస్):** ట్రాన్స్జెండర్లు ఆత్మ గౌరవం తో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువా రం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి జెండర్ల్ తో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ ల సంక్షేమానికి చర్యలు చేపడతామన్నారు ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు జారీతో పాటు ఆధార్ కార్డులో పేరు, జెండర్ మార్చుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ట్రాన్స్ జెండర్ లందరికీ గుర్తింపు కార్డులను, రేషన్ కార్డులను అందజేస్తామ న్నారు ట్రాన్స్ జెండర్ లలో వికలాంగులకు దివ్యాంగుల పెన్షన్ మంజూరుకి చర్యలు చేపడతామన్నారు. ట్రాన్స్ జెండర్లకు కార్మిక శాఖ ద్వారా లేబర్ కార్డులను అందిస్తామన్నారు. ఎంజి ఎం ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ లకు వారంలో ఒకసారి చికిత్స జరిగేలా ప్రత్యేక ఓపిని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ లకు తెలిపారు. స్వశక్తి మహిళా తరహాలో ట్రాన్స్ జెండర్ల సంఘాలు ఏర్పడి తే వ్యాపార యూనిట్లకు ఏర్పాటు రుణాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ, డి ఆర్ డి ఓ రామిరెడ్డి, డి డబ్ల్యు ఓ రాజమణి, ట్రాన్స్ జెండర్ల కమ్యూనిటీ అడ్వైజర్ ఈవి శ్రీనివాస రావు, ట్రాన్స్ జెండర్ ల రాష్ట్ర అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, సభ్యులు అశ్విని రీమిష, పూర్ణిమ రెడ్డి, నక్షత్ర త్రిపుర, శాస్త్రి, జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు.

---

# తీగలవంతెన స్మశాన వాటిక దుస్థితిపై ప్రజల ఆగ్రహ జ్వాలలు...



**కరీంనగర్,ఆగస్టు28(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని ప్రతిష్టాత్మకమైన తీగలవంతెన సమీపంలో ఉన్న స్మశాన వాటిక దుస్థితి స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. గతంలో స్మార్ట్ సిటీ, సీఎం అష్యూరెన్స్ నిధులు వెచ్చించి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఈ స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కొరవడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన నిర్వహణ లేకపోవడం, అసంపూర్తి పనులు ప్రజల ఆవేదనకు కారణమవుతున్నాయి. **దుర్భర పరిస్థితుల్లో అంత్యక్రియలు:** తాజాగా, బోయవాడ శాస్త్రి రోడ్డుకు చెందిన మాడిశెట్టి లక్ష్మి (65) అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులు స్మశాన వాటికకు వెళ్లగా, అక్కడి పరిస్థితి చూసి కంగుతిన్నారు. భారీ వర్షాలతో స్మశానవాటిక ప్రాంగణమంతా నీటితో నిండి బురదమయంగా మారడంతో అంత్యక్రియలు నిర్వహించడం నరకప్రాయంగా తయారైందని వారు వాపోయారు. మృతురాలి బంధువులు తీవ్ర అసౌకర్యానికి గురై, ఎటువంటి ప్రత్యామ్నాయం లేక నీటి మధ్యే కర్మకాండలు పూర్తి చేయాల్సి వచ్చింది. గతంలోనూ పలుమార్లు స్మశానవాటికలో విద్యుద్దీపాలు వెలగడం లేదని, తాగునీరు అందుబాటులో లేదని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని ప్రజలు ఆరోపించారు. **నిధుల దుర్వినియోగం, అసంపూర్తి పనులు:** స్మార్ట్ సిటీ, సీఎం అష్యూరెన్స్, అలాగే ఎల్ఆర్ఎస్ నిధుల వినియోగంతో నిర్మించిన ఈ స్మశానవాటిక అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉన్నాయని, పనులు పూర్తికాకముందే కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించారని స్థానిక ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగానే ప్రజలకు ఈ విధంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాధనాన్ని వృథా చేసి, ప్రజల కనీస అవసరాలను విస్మరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. **మాజీ కార్పొరేటర్ డిమాండ్:** ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ వెంటనే స్పందించి, స్మశాన వాటిక అభివృద్ధికి బాధ్యత వహించిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నగర సేవకుడు, మాజీ కార్పొరేటర్ సోహాన్ సింగ్ కమల్జిత్ కౌర్ (ఫోన్: 9390173073) ఈ ఘటనపై ఘాటుగా స్పందించారు. ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, వెంటనే స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కల్పించి, మెరుగైన నిర్వహణను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

---

# తెలంగాణలోనే మహిళలకు ఉత్తమ ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్న ఏకైక కళాశాల కాకతీయ యూనివర్సిటీ మహిళ ఇంజనీరింగ్ కళాశాల

- రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం

**వరంగల్,ఆగస్టు28(పీసీడబ్ల్యూ న్యూస్):** కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇందనీరింగ్ కళాశాలు ఒక ప్లేస్మెంట్ నాలెడ్జ్ కేంద్రం అని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం అన్నారు. కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఉమెన్స్ ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు గురువారం ఉదయం విశ్వవిద్యాలయం సెనేట్ హాల్లో కళాశాల ప్రిన్సిపాల్ కె. వీణ అధ్యక్షతన జరిగిన విద్యార్థుల అవగాహన సదస్సు లో ముఖ్య అతిథిగా కేయూ రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రం పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు విశ్వవిద్యాలయంలోని వసతుల గూర్చి వివరించారు. నిష్ణాతులైన ఆధ్యాపకులతో నాణ్యమైన విద్యను అందించడంలో మహిళా ఇయినీరింగ్ కళాశాల అధ్యాపక బృందం ముందంజలో ఉందని,విశ్వవిద్యాలయంలో ఎలాంటి ర్యాగింగ్ ఉండదు అని విద్యార్థినులకు మహిళ సెక్యూరిటీ ద్వారా భద్రత కల్పిస్తున్నామని అన్నారు. వివిధ జిల్లాల నుండి ఇతర ప్రాంతాల నుండి పచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులు ఎలాంటి ఆపోహాలు పెట్టుకోకూడదని మా సొంత పిల్లల్లా చూసుకుంటామని అన్నారు. విద్యతోపాటు ఆల్ రౌండ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులకు ప్రతి సెక్షన్ కి ఒక కోఆర్డినేటర్ ఉంటారని అన్నారు. విద్యార్థులు,తల్లిదండ్రులు ధైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఎన్.ఐ.టి నుండి అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ ఎమ్. సైలేజ కుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఇతరులతో పోల్చుకోకూడదని, మార్కులు మాధ్యమం ప్రధానం కాదని, క్రమశిక్షణ కష్టించే పనితత్వం నిజాయితీ విజయానికి సూత్రాలు అని తెలిపారు.విద్యార్థులు ఏదైనా సాధించాలి. అంటే పట్టుదలతో ముందుకు సాగాలని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రతి ఏటా ఆఖరి సంవత్సరం విద్యార్థులు ప్లేస్ మెంట్ ద్వారా ఉపాధి పొందుతున్నారని అన్నారు.. క్రిన్సిపాల్ కె. బిక్షాలు మాట్లాడుతూ మహిళ ఇంజనీరింగ్ కళాశాల 2013లో ఏర్పడినప్పటి నుండి నేటి వరకు క్రమక్రమేన మెరుగు పడుతున్నదని ఇతర కళాశాలలకు దిక్సూచిగా మారిందని అన్నారు. ఈ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్.,ఎన్.సి.సీలు కూడా న్నాయని ప్లేస్మెంట్లో ముందులో టుందని, వినూత్నమైన లైబ్రరీ, ల్యాబ్ లు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయనిఅవగాహన కల్పించడానికి ఇతర ప్రాంతాల్లోని సాంకేతికపరమైన తయారీ కేంద్రాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తామని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వాణిశ్రీ, వీణ, వీరయ్య నాయక్, ఆర్.వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.






---

# వరల్డ్ ఫోటోగ్రఫీ - 2025 విజేతలను సన్మానించిన నన్నపునేని నరేందర్





**వరంగల్.ఆగస్టు 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు 42 డివిజన్లో వనపర్తి ఫోటోగ్రఫీ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ ఫోటోగ్రఫీ 2025 కాంపిటీషన్లో తెలంగాణ రాష్ట్రం నుండి గోల్డ్ మెడల్ సాధించిన వనం శరత్ ని మరియు కాంస్యం మెడల్ సాధించిన బొల్లెపల్లి రాజు ను శాలువాతో సత్కరించి రానున రోజులలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి హర్ధిక శు భాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఈ కార్యక్రమంలో 42 డివిజన్ మాజీ కార్పొరేటర్లు మరియు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన సిపి



**హన్మకొండ ఆగస్టు 28(పిసిడబ్ల్యు న్యూస్):** వచ్చే నెల 5 వ తేదీన ట్రై సిటీ పరిధిలో నిర్వహించే గణేష్ నిమర్జనం కార్యక్రమా నికి సంబంధించి హన్మకొండ ప్రాంతంలో గణేష్ ప్రతిమ లు నిమర్జనం జరిగే కాజీపేట లోని బంధం చెరువు, హనుమకొండ లోని సిద్దేశ్వర గుండం, హాసన్ పర్తి చెరువులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సెంట్రల్ జోన్ డీసీపీ షేక్సలీమ, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ట్రాఫిక్ ఏసీపీ లు జితేందర్ రెడ్డి, సత్య నారాయణ, ఇన్స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, వెంకన్న తో పాటు స్థానిక పోలీస్ అధికారులతో పరిశీలించా రు. నిమర్జన కార్యక్రమ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో సిపి, సంబంధిత అధికారులతో సమీక్షా చేశారు. ముఖ్యంగా నిమజ్జ న జరిగే ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన క్రెన్లు, సిబ్బంది నియామకం, విద్యుత్తు ఏర్పాట్లు, బారి కేడ్ల నిర్మాణం, తెప్పల ఏర్పాటుపై సిపి అధికారుల తో చర్చించారు.

# దాసు రఘురాంకి శ్రద్ధాంజలి

- జోహార్లు దాసు రఘురాం జోహార్లు
- బీసీ మేలుకో నీ రాజ్యాన్ని ఏలుకో...



**హన్మకొండ ఆగస్టు 28(పిసిడబ్ల్యు న్యూస్):** దాసు సురేష్ మేల్కొలుపు తండ్రి అమరజీవి దాసు రఘురాం ఐదవ రోజున హసన్ పర్తి లో రఘురాం అమరత్వాన్ని పురస్కరిం చుకొని రఘురాం చిత్ర పటానికి పూలమాల సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పిం చారు. దాసు రఘురాం పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా, సబ్ ఇన్స్పెక్టర్ గా 36 సంవత్సరాలు నీతి నిజాయితీ కమిట్మెం గా పని చేసి అమరత్వం పొందిన రఘురాం నేటి సమాజానికి ఆదర్శ ప్రాయుడని నేదు నూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి తెలిపారు రఘురాం కుమారుడు దాసి సురేష్ బీసీ రాజ్యాధికార సమితి ఏర్పాటు చేసి రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతూ బీసీ సమాజం సంఘటిత మై సాధికారిక తో స్వయం పాలన వైపు ఉద్యమించాల ని బీసీ ఉద్యమకారుడు గా నేతగా కొనసాగడం అభి నందనీయమని తెలిపారు శ్రద్ధాంజలి ఘటించిన కార్యక్రమంలో బోనగాని యాదగిరి గౌడ్ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్యాధికార సమితి నాయకులు గంటి వీరేందర్ గౌడ్ రవి యాదవ్ ఆర్టీసీ మంతిని డిపో మేనేజర్ వరంగల్ వాయిస్ వ్యవస్థాపకులు గడ్డం కేశవ మూర్తి సోమిశెట్టి హర్షవర్ధన్ రావు భారత్ బచావో నాయకులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాలకు క్యారమ్ బోర్డుల పంపిణీ

- సోషల్‌బిమీడియా రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో... వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ ఆగస్టు 28(పిసిడబ్ల్యు న్యూస్):** టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో గణపతి నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం బాల సముద్రం వరంగల్ పశ్చిమ నియోజక వర్గ క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా డివిజన్ కు రెండు చొప్పున గణపతి మండపాలకు క్యారమ్ బోర్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా నాయకులు రోషన్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, జిల్లా డిసిసి ప్రెసిడెంట్ కవ్వంపల్లి సత్యనారాయణను పరామర్శించిన ఉర్దూ రిపోర్టర్లు...





**కరీంనగర్,ఆగస్టు28(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని వాల్మీకి నగర్ లో మానకొండూర్ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ రెండవ సోదరుడు కవ్వంపల్లి రాజేశం, ఆగస్టు 20వ తేదీన మరణించినారు. వాల్మీకి నగర్ లో గల వారి ఇంటి వద్ద ఎమ్మెల్యే కవ్వంపల్లికు ఉర్దూ న్యూస్, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా రిపోర్టర్స్ వారిని సంతాపం తెలుపుతూ పరామర్శించినారు. నిసార్ అహ్మద్ పర్వానా, సయ్యద్ అస్గర్ హుస్సేన్, మానకొండూర్ రిపోర్టర్(పీసీడబ్ల్యూ న్యూస్ తెలుగు, ఏషియన్ టీవీ ఉర్దూ) మొహమ్మద్ షఫీక్ అహ్మద్, మహమ్మద్ ఆలీముద్దీన్, ఎండి అఫ్జల్ పాషా, హాఫేజ్ రాషెద్, తకివుద్దీన్, ఫయాజ్, ఎండి.షీరాజ్, పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి మానేరు డ్యాం లింక్ కేనాల్లో పడి యువకుడి మృత్యువాత

### పరామర్శించిన ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్..





**కరీంనగర్ టౌన్ ఆగస్టు 28(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని కాశ్మీర్ గడ్డ ప్రాంతంలో నివాసముంటున్న యూపీ బస్తీ జిల్లాకు చెందిన షజీ ఉర్ రహ్మాన్ (21) చింతకుంట గ్రామ పరిధిలో ఎలగందల్ రోడ్డులో మానేరు డ్యాం శివారు చింతకుంట కెనాల్ లో నీటిలో మునిగి మృతి చెందగా..సమాచారం తెలిసిన వెంటనే స్థానిక కాశ్మీర్ గడ్డ మాజీ కార్పొరేటర్ ఆతిఫ్ ఆతినాతో కలిసి ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కొత్తపల్లి ఎస్సైతో సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు చేపల వేటకు వెళ్లిన యువకులతో వివరాలను తెలుసుకున్నారు. రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ డిజాస్టర్ మేనేజ్మెంట్ టీం వెతికినప్పటికీ యువకుడి శవం ఇంకా లభ్యం కాలేదు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## మొబైల్ ఫోన్ దొంగలు అరెస్ట్

### - ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్



**హన్మకొండ ఆగస్టు 28(పిసిడబ్ల్యు న్యూస్):** వినాయక చవితి పండుగ సందర్భంగా రెండు రోజుల క్రితం లస్కర్ బజార్ కుమార్ పల్లి మార్కెట్లలో వస్తువులు తీసుకుంటుండ గా కొంతమంది దొంగలు ఫిర్యాదు దారుల దృష్టి మరల్చి వారి జేబులో ఉన్న సెల్ ఫోన్ ని దొంగతనం చేసినారు గురువారం హనుమకొండ పోలీసులు అట్టి దొంగతనం చేసిన జార?ండ్ కి చెందిన ఐదుగురు దొంగలను పట్టుకొని వారి వద్ద నుండి 1,50,000 విలువ గల మూడు సెల్ ఫోన్ లను సీజ్ చేసి వారిని రిమాండ్ తరలించడం జరిగినది. ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఝార?ండ్ కి సంబంధించిన కొందరు దొంగల ముఠా రెండు రోజుల క్రితం హనుమకొండ స్టేషన్ పరిధిలో ఉన్న రద్దీ ప్రాంతాలలో ప్రజల దృష్టి మరల్చి ఒక ప్లాస్టిక్ కవర్ అడ్డుపెట్టి ప్రజల సెల్ ఫోన్లు దొంగతనం చేస్తున్నారు. కావున ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని కోరారు. అట్టి దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్ పార్టీ సిబ్బంది రావుఫ్ అశోక్ మరియు మహేందర్ లను సీఐ మచ్చ శివకుమార్ అభినందించారు.

## యాదవ చారిటబుల్ ట్రస్ట్ కార్యవర్గం ఎన్నిక



**పెద్దపల్లి ఆగస్టు 28 (పిసిడబ్ల్యూన్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఎన్నికను పూర్తి చేసినట్లు, ఎన్నికలలో 34 మంది సభ్యులకు గాను 31 మంది సభ్యులు ప్రత్యక్షంగా కార్యవర్గ ఎన్నికలో పాల్గొన్నారని ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ యాదవ్, సహాయ ఎన్నికల అధికారి పడాల సత్యనారాయణ తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడిగా మారం తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షుడిగా చిలారపు పర్వతాలు, ప్రధాన కార్యదర్శిగా గొడుగు రాజకొమురయ్య, ఉప కార్యదర్శిగా పర్ష బక్కయ్య, కోశాధికారిగా మేకల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ్మడబోయిన ఓదెల యాదవ్ ను ట్రస్ట్ గౌరవాధ్యక్షుడిగా నియమించారు. ట్రస్టీలుగా గంట రాములు, సంధనవేని రాజేందర్, పెగడ రమేష్, ధారబోయిన నరసింహం, మేకల కొమురయ్య, సల్వాల సుమలత, తాత రాజు యాదవ్, మల్లెత్తుల నాగరాజు లను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గానికి గురువారం ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ అందజేశారు. నూతనంగా ఎన్నికైన ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం పెద్దలు గంట రాములు యాదవ్, తొట్ల తిరుపతి యాదవ్, యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ యాదవ్, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## దారుస్సలాంలో మీలాద్ దరూద్ కా దస్తర్ కార్యక్రమం విజయవంతం..





**కరీంనగర్ టౌన్ ఆగస్టు 28(పిసిడబ్ల్యూ న్యూస్):** మానవాళికి మార్గాన్ని చూపిన మహనీయుడు.. అజ్ఞానపు అంధకారం లోంచి, ప్రపంచాన్ని వెలికితీసి వెలుగులు నింపిన మహానుభావుడు.. సర్వ మానవాళికి శ్రేయోభిలాషిగా నిలిచే నైతికతలపై వెలుగులు నింపిన గొప్ప ప్రవక్త ( మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) అని, ఆయన చూపిన మార్గంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ నడవాలని, వారి సూచనలను అనుసరించి జీవితం గడపాలని సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయినుద్దీన్ ఖాద్రీ యూసుఫ్ అన్నారు. సున్నీ మర్కజి మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో.. ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన మిలాదున్నబీ సందర్భంగా ఒక లక్షా పాతిక వేల సార్లు దరూద్ షరీఫ్ పఠనం జరిగింది. పెద్ద సంఖ్యలో ముస్లింలు హాజరయ్యారు. ఈసందర్భంగా మౌలాన అబుల్ కలాం మిస్బాహి, మౌలాన ఖయ్యుమ్ జియాయి మాట్లాడుతూ క్రీస్తు శకం 15వ శతాబ్దంలో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రస్తుత గల్ఫ్ దేశాల ప్రతికూల పరిస్థితుల్లో జన్మించారని, ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) క్రీ.శ. ప్రపంచం మొత్తం చీకటి నుండి బయటపడింది. ఆయన మీ జీవితంలోకి తీసుకురావడానికి వచ్చిన వెలుగు యావత్ మానవాళికి ఆదర్శం, ఆయన చూపిన మార్గంలో పయనిస్తే స్వర్గానికి చేరుకుంటారన్నారు. మౌలానా అబుల్ కలాం మిస్బాహి ప్రవక్త (స) అద్భుతాలను, విజయాలను వివరించారు. హాఫీజ్ యూసుఫ్ ఖురాన్ పఠనంతో కార్యక్రమం ప్రారంభమైంది. హాబీబ్ ఖాద్రి నాత్ చదివిన అనంతరం చివరగా దుఆ జరిగింది. ప్రత్యేకంగా ఎంఐఎం వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత అబ్దుల్ వాహేద్ ఒవైసీ, మాజీ ఎంపీ, మాజీ ఎంఐఎం అధ్యక్షుడు దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసిలకు అల్లాహ్ స్వర్గం ప్రసాదించాలని, ప్రస్తుత ఎం ఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసిల కోసం ఆయు రారోగ్యాలతో ఉండాలని దుఆ చేశారు. సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ ప్రతినిధులు, ఎంఐఎం నగర కమిటీ సభ్యులు, మాజీకార్పొరేటర్లు, ఎంఐఎం డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## టీజేఎస్ ఆధ్వర్యంలో బాధితులకు ఆశ్రయం,భోజనం...

- ఇందిరమ్మ ఇండ్ల కోసం పోరాటం చేస్తాం..
- టీజేఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్







**హుజురాబాద్/కేశవపట్నం,ఆగస్టు28(పీసీడబ్ల్యూ న్యూస్):** మొలంగూరు గ్రామంలో అకాల వర్షాల వల్ల ఇల్లు పూర్తిగా కూలిపోయిన జంపాల చిట్టిబాబు కుటుంబాన్ని టీజేఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్ ఆదుకున్నారు. భయాందోళనతో గడిపిన ఆ కుటుంబానికి ఎమ్మార్వో సురేఖతో కలిసి రైతు వేదికలో ఆశ్రయం కల్పించారు. అంతేకాకుండా, మోరె గణేష్ ఆధ్వర్యంలో వారికి భోజనం, బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు.ఎమ్మార్వో సురేఖ మాట్లాడుతూ, ఈ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అనంతరం మోరె గణేష్ మాట్లాడుతూ, నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే ప్రభుత్వంపై కూడా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నాయకులు మోరే ప్రభాకర్, కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ దాసరి మొగిలి, చిన్ని, రాజ్ కుమార్, దాసర శివ స్వామి, మోరే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఫోన్ చేయగానే స్పందించి సహాయం చేసిన మండల పంచాయతీ అధికారి, ఎమ్మార్వోలకు మోరె గణేష్ ధన్యవాదాలు తెలిపారు.

## కవ్వంపల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీలు...





**కరీంనగర్,ఆగస్టు28(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్ రావు(కరీంనగర్), దరిపెల్లి రాజేశ్వర రావు (జుక్కల్), తెలంగాణ రాష్ట్ర సహకార నూనె గింజలు, పెంపకం దారుల సమాఖ్య చైర్మన్ జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. తొమ్మిది రోజుల కిందట ఎమ్మెల్యే రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో మరణించగా గురువారం కరీంనగర్ లోని వాల్మీకి నగర్ లోగల కవ్వంపల్లి నివాసానికి ఇచ్చేసి రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, దిండిగాల మహేశ్, కర్ర సూర్య శేఖర్, మిడిదొడ్డి నవీన్ కుమార్, భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఆ పార్టీ నాయకులు దండు కొమరయ్య, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,మ్యాడ వెంకటరెడ్డి,గుర్రాల వెంకటరెడ్డి, ఇనుగాల అనిల్, కరివేద మహిపాల్ రెడ్డి, రామగుండం ఎన్టీపీసీ రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆరెపల్లి రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు రమేష్, ఎస్ ఎల్ గౌడ్, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, పులి కృష్ణ, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, కొండల్ రావు, తిరుమల్ రెడ్డి తదితరులు కూడా కవ్వంపల్లిని పరామర్శించారు.

## ప్రభుత్వ విద్యా వ్యవస్థ సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది: పి.డి.ఎస్.యు. ఆందోళన...





**జమ్మికుంట,ఆగస్టు28(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ విద్యా రంగం తీవ్రమైన సమస్యలతో సతమతమవుతోందని, ముఖ్యంగా జమ్మికుంటలోని ప్రభుత్వ వసతి గృహాల పరిస్థితి అత్యంత అస్తవ్యస్తంగా ఉందని పి.డి.ఎస్.యు. (ప్రజాస్వామ్య విద్యార్థి యూనియన్) జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ అన్నారు. తమ 'విద్యార్థి పోరుబాట యాత్ర'లో భాగంగా పలు వసతి గృహాలను సందర్శించినప్పుడు ఈ సమస్యలు వెలుగులోకి వచ్చాయని ఆయన తెలిపారు. **ప్రధాన సమస్యలు:** శిథిలావస్థలో ఉన్న వసతి గృహాలు: ఎస్సీ, బీసీ విద్యార్థుల వసతి గృహాలు మురికివాడలుగా మారాయి. చాలా కాలంగా మరమ్మతులు లేకపోవడంతో భవనాలు శిథిలావస్థకు చేరాయి. **మరుగుదొడ్ల సమస్య:** మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటంతోపాటు చాలా వరకు పాడైపోయాయి. వర్షాకాలంలో వర్షపు నీరు వసతి గృహాల్లోకి చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగిస్తోంది.నీటి సమస్య: విద్యార్థులకు సురక్షితమైన తాగునీటి సౌకర్యం కూడా అందుబాటులో లేదు. **జూనియర్ కళాశాల సమస్య:** జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **బీసీ హాస్టల్‌కు సొంత భవనం లేకపోవడం:** జమ్మికుంటలోని బీసీ స్టూడెంట్ మేనేజ్‌మెంట్ హాస్టల్ ఇప్పటికీ అద్దె భవనంలోనే కొనసాగుతోంది, దీనికి సొంత భవనం ఏర్పాటు చేయాలని పి.డి.ఎస్.యు. డిమాండ్ చేసింది.ఈ సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని అంగిడి కుమార్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు విద్యారంగానికి తగిన నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని మరియు పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నాయకులు రాహుల్, రిత్విక్, వినయ్, అనిల్ కుమార్, శివకుమార్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## "స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్" కంపెనీ పోస్టర్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...

**కరీంనగర్,ఆగస్టు28(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్‌లో యువ పారిశ్రామికవేత్తలు మరియాల ఆశ్రిత్ స్థాపించిన నూతన స్టార్టప్ కంపెనీ "స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్" పోస్టర్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు.స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్ ప్రధానంగా బీపీవో సర్వీసులు, డిజిటల్ మార్కెటింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిష్కారాలను అందించేందుకు కృషి చేయనుంది. ఈ స్టార్టప్ ద్వారా స్థానికంగా యువతకు కొత్త ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, కస్టమర్‌లకు నాణ్యమైన సేవలను అందించడమే తమ లక్ష్యమని కంపెనీ స్థాపకులు పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, "కరీంనగర్‌లో యువ విద్యార్థులు సాంకేతిక రంగంలోకి ప్రవేశించి స్టార్టప్‌లను స్థాపించడం ఎంతో సంతోషకరమన్నారు.స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్ అభివృద్ధి చెందుతూ మరింత మంది యువతకు ఉపాధి కల్పించాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ బాధ్యులను కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందించారు.





# శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి





**పెద్దపల్లి అంతర్గాం, ఆగస్టు-28 (పిసిడబ్ల్యూన్యూస్):** శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లా లోని గోలి వాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అంతర్గాం లోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి, టి పి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద మొదలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందిగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వరద పెరిగే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.గోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా జంక్షన్ లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని సీఎం తెలిపారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ , అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్దరణ, మరమ్మత్తు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సి.ఈ. సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీవో గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ స్పీకర్, డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్



**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు28 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ డోర్నకల్ మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, ఆసుపత్రి పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన చికిత్స అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం జరగరాదని వైద్య సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్, క్షయ-మలేరియా నిర్మూలన వంటి పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. "ఆరోగ్యం పరమధనం ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం" అని ఆయన గుర్తు చేశారు.ఆరోగ్య కేంద్రం తరువాత మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలను కూడా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ పరిశీలించి, సిబ్బంది సమయానికి హాజరై ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం రూ. 26వేలకు పెంచాలి

- చట్ట బద్ధమైన ఈఎస్ఐ,పీఎఫ్,బోనస్ వంటి సౌకర్యాలు అమలు చేయాలి
- నేడు సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా జయప్రదం చేయండి
- సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలోని పలు పారిశ్రామిక వాడలోని పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పెరిగిన ధరల కనుగుణంగా కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న జరిగే కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కరపత్రాన్ని సిఐటియు జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్ లో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి మల్లేశం జిల్లా కార్యదర్శి జి సాయిలు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ విడుదల చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం మాట్లాడుతూ ఆగస్టు 16 నుండి సర్వేలు నిర్వహించమని అనేక పరిశ్రమల్లో కనీస వేతనాలు, ఈఎస్ఐపీఎఫ్ బోనస్ ఓటి వీడిఏ వంటి చట్ట పరమైన సౌకర్యాలు అమలు కావడం లేదని అన్నారు కాంటాక్ట్ కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ యాజమాన్యాలు శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని అన్నారు.. చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయించవలసిన కార్మిక శాఖ నిర్లక్ష్యం వహిస్తూ నిజమైన తొత్తుగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్మిక శాఖ పూర్తిగా యజమానుల శాఖగ మారిందని అన్నారు.సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు,కాంటాక్ట్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకు పోరాటాల తప్ప మరో మార్గం లేదని అన్నారు. జిల్లాలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. దసరా పండగ లోపు బోనస్ ఇవ్వాలి అని అన్నారు. 20 ఏళ్లు పైగా పనిచేసిన పర్మనెంట్ చేయడం లేదని ఎక్కడైనా అడిగితే తొలగిస్తున్నారని అన్నారు. అనేక పరిశ్రమల్లో క్యాంటీన్ ట్రాన్స్పోర్ట్ యూనిఫామ్ గుర్తింపు కార్డులు పేస్లిప్పులు వంట సౌకర్యాలు కాంట్రాక్ట్ కార్మికులకు అమలు కావడం లేదని అన్నారు. చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయని యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 29న జరిగే కలెక్టరేట్ వద్ద ధర్నాను కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శివ కుమార్ దత్తు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో జలమయం అయిన నివాస ప్రాంతాలు రోడ్లు

- ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం.
- విచ్చల విడిగా వ్యర్థాలను వదులుతున్న అల్లనా గోమాంస పరిశ్రమ.
- దుర్గంధం వాసన వదిలిన అల్లనా పరిశ్రమ
- పొల్యూష్యన్ బోర్డు అధికారులతో కుమ్మక్కైన పరిశ్రమ యాజమాన్యం.
- చెరువులను తలపిస్తున్న వెంచర్లు,రోడ్లు.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా జాహిరాబాద్ నియోజకవరగంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పలు ప్రాంతాలలో పర్యటించి, పరిస్థితులను పరిశీలించడం జరిగింది.బారి వర్షాలకు రోడ్లు,వెంచర్ లు అన్ని జలమయం అయ్యాయి. వాగులు వంకలు బోర్లి పోతున్నాయి ప్రతిసారి వర్షాలు కురుస్తున్న సమయంలో ఇదే అదనుగా భావించి అల్లనా పశువదశాల వ్యర్థాలను నాళాలో ప్రవహిస్తున్న నీటిలో వదులుతున్నాడు దింతో చుట్టూ ప్రక్కల దుర్గంధంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశాలున్నాయి అల్లనా గోమాంస పరిశ్రమ వ్యర్థాలను వదులుతున్న ప్రదేశాన్ని స్వయంగా పరిశీలించడం జరిగింది ఈ వ్యర్థాలు మొత్తం నారింజలో వాగులో కలిసి నీరు మొత్తం కలుషితమవుతున్నది. ఈ విషయమై గత జూన్ మాసంలో పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన నాటి నుండి నేటి వరకు చర్యలు తీసుకున్నది లేదు,అధికారులు అల్లనా యాజమాన్యంతో కుమ్ముక్కై ఏ చర్యలు తీసుకోవడం లేదు,మరియు నాళాలు కాలువలు మళ్లించి,చిన్నవిగా చేసి అధికార పార్టీ నాయకులు వ్యాపారులు అక్రమంగా వెంచర్ లు ఏర్పాటు చేయడం జరిగింది ఆ అక్రమ వెంచర్ ల లో మొత్తం నీరు నిలబడి చేరువులను తలపిస్తున్నాయి గతంలోనే అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది వారు స్పందిస్తే ఇలా జరిగేదికాదు ప్లాట్లు కొనే వారు క్షుణ్ణంగా పరిశీలించి కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి దీనికి కారణం ఇరిగేషన్ అధికారుల అసమర్థతే, మరియు ఈ బారి వర్షాలకు రోడ్లపై బారి లోతుగా నీరు నిలబడి అల్గోల్,మరియు రాయిపల్లి డి గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి, నారింజ పూర్తిగా నిండుకొని గేట్లు చేడిపోయి సరిగ్గా తెరుచుకోనందున నీరు వెనక భాగాన నిలబడి పంటపొలాల్లో నీరు నిలబడి పంట నష్టం జరుగుతున్నది గేట్లపై నుండి నిరంత వృధాగా కర్ణాటకకు తరలిపోతున్నది అధికారులు,ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉంటే నీటిని కపడుకోనేవారం, ఇప్పటి కైనా అధికారులు,ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్,మాజీ సర్పంచ్ శంకర్,శికారి గోపాల్,చల్లా శ్రీనివాస్ రెడ్డి,సి.యం. విష్ణువర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి

- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్
- ముందు జాగ్రత్త చర్యల్లో విఫలం అయిన ప్రభుత్వం.
- ప్రజలు కష్టాల్లో ఉంటే మొద్దు నిద్రలో ప్రభుత్వం..!
- జాడ లేని జిల్లా ఇంచార్జి వివేక్, మంత్రి దామోదర..?
- వర్షంలో రేగోడ్ మండల రైతులను పంట నష్టం గురించి అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే.






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోళ్ నియోజకవర్గం రేగోడ్ మండలంలో అకాల వర్షాల ప్రభావ ప్రాంతాల్లో పర్యటించిన అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్. భారీ వర్షాలనేపథ్యలో అందోల్ నియోజకవర్గంలోని రేగోడ్ మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులను అడిగి ఎంత నష్టం వాటిల్లిందో స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వంనికి వాతావరణ శాఖ ముందుగానే భారీ వర్షాలు కురుస్తాయని నివేదికలు ఇచ్చిన కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వారి మంత్రి వర్గం పట్టించుకోలేదని మండిపడ్డారు. ముందుజాగ్రత్త చర్యలు ఏవి కూడా చేయలేదని ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఇప్పుడు తెలంగాణ రైతన్నలు చాలా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులు నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేసి వారికి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.అనంతరం జగిర్యాల వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వన్ని కోరారు.అందోల్ నియోజకవర్గంలో ఈ వర్షాలకు చాలా రోడ్లు ధ్వంసం అయ్యాయని వాటిని వేంటనే బాగుచేయాలనీ తెలిపారు .మంత్రి దామోదర రాజానర్సింహాకు కేవలం ఎన్నికలు ఉంటేనే వారికీ అందోల్ ప్రజలు గుర్తుకు వస్తారని లేకుంటే లేదని మండిపడ్డారు.ఎప్పటికైన ప్రజలు పడుతున్న కష్టాలను చూసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్,మాజీ ఎంపిటిసి గొల్ల నర్సింలు,మాజీ ఏయంసి డైరెక్టర్ భూం రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ రాములు,మాజీ సర్పంచ్ నర్సింలు,గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, మాజీ మండల కో ఆప్షన్ మోహిజ్ పటేల్, మండల మైనారిటీ అధ్యక్షులు బాబా, రైబస అధ్యక్షులు బసి రెడ్డి,మాజీ యూత్ అధ్యక్షులు రాజు,సీనియర్ నాయకులు కిష్టయ్య, వీరారెడ్డి, విజయ్, సురేందర్, రవీందర్, రమేష్, చాకలి విట్టల్,యువ నాయకులు గురునాథ్ రెడ్డి, షాదుల్,హమీద్,సంగమేశ్వర్ రెడ్డి, వెంకటేశం, శ్రీకాంత్ రెడ్డి, రమేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి

- భగత్ సింగ్ నగర్ జలమయం అయినా పట్టించుకోని అధికారులు
- భారీ వర్షాలతో బిక్కు బిక్కు మంటూ అల్లాడుతున్న ప్రజలు
- భగత్ సింగ్ నగర్లో పర్యటించిన సిపిఎం పార్టీ బృందం
- ప్రజలకు పునరావస కేంద్రం కల్పించాలి
- సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి డిమాండ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓ రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు సంగా రెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాలలో వరదలు. సహాయంకోసం ఎదురుచూస్తున్న ప్రజలు.అకాల వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి భగత్ సింగ్ జలమయం అయినా పట్టించుకోని అధికారులు త్రాగడానికి మంచి నీళ్లు రావడం లేదు మురికి నీళ్లు వస్తున్నాయి భారీ వర్షాలతో బిక్కు బిక్కు మంటూ అల్లాడుతున్న ప్రజలను ఆదుకోవాలని, వారికి పునరావుస కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈరోజు సంగారెడ్డి పట్టణంలో భగత్ సింగ్ నగర్లో సిపిఎం పార్టీ సంగారెడ్డి బృందం పర్యటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జీరిన భాయ్, శివ, సురేష్, శ్రీనివాస్, రాజు, మల్లేశంలు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**నర్సంపేట ఆగష్టు 28,(పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట రూరల్ గ్రామాలలో గత నాల్గు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ తెలపడం జరిగినది.కావున దుగ్గొండి సర్కిల్ పరిధిలోని దుగ్గొండి,నల్లబెల్లి, ఖానా పూర్ మండలల ప్రజలుకు వారి గ్రామంలో వర్షాల కారణంగా వ్యవసాయ పనులకు గాని, చేపలు పట్టుటకు గానీ, పశువులను తీసుకొని గాని ఎవరూ పొంగిపొర్లే వాగులను దాటవద్దు. విద్యుత్ స్తంభాలను తాకరాదు,విద్యుత్ పరికరాలను అవసరం లేనిదే పట్టుకోరాదు. పాత ఇండ్లలో, కూలిపోయే ఇండ్లలో వారిని కాళి చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, గ్రామ ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) సాయి రమణ ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్టను పబ్లిష్ చేసిన ఎంపిడిఓ శేషగిరి శర్మ

**మిర్యాలగూడ,ఆగష్టు 28,(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశముల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 షెడ్యూల్ విడుదల ప్రకారము మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని మిర్యాలగూడ మండలము యందు 65 అసెంబ్లీ పార్ట్ లోని 55180 ఓటర్లను 46 గ్రామపంచాయతీలలో 394 వార్డులలో 55180 ఓటర్లతో ఓటర్ల జాబితా గురువారం గ్రామపంచాయతీలలో మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో నోటీసు బోర్డు పైన ఓటర్ల ముసాయిదా జాబితా పబ్లిష్ చేయనైనది. అదేవిధంగా 46 గ్రామపంచాయతీలకు (వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ యందు దుర్గా నగర్, సీత్యా తాండ యందు నాన్యతాండ) 48 ప్రదేశాలలో 394 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయనైనది. పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో నోటీసు బోర్డు పైన పబ్లిష్ చేయనైనది. మండల స్థాయి పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో తేది 30.08.2025 నాడు పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు పైన మరియు ఓటర్ల జాబితా పైన సమావేశము నిర్వహించబడును కావున మండల పొలిటికల్ పార్టీ ప్రతినిధులను హాజరవుటకు కోరనైనది. తేది.28.08.2025 నుండి 30.08.2025 వరకు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు పైన మరియు ఓటర్ల జాబితా పైన ఏమైనా క్లైమ్స్, అభ్యంతరంలో ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజే యవలెను. తేది 31.08.2025 నాడు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, సూచనలను పరిష్కరించబడును. తేది.02.09.2025 నాడు జాబితా జిల్లా ఎన్నికల అధికారులచే ఓటర్ల జాబితా,పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు.

# విద్యాబుద్ధులు కాదు... మానవత్వం ముఖ్యం..!

- సైకోలుగా మారుతున్న విద్యార్థులు.
- విజయ్ కుమార్ నారమళ్ల గురుదక్షిణ అధ్యక్షులు...
- సైకోలుగా మారుతున్న విద్యార్థులు
- వారి మానసిక పరిస్థితి పై ఆందోళన
- ఎవరి మాట వినని విద్యార్థులు
- మందలిస్తే దాడులు
- సమాజం ప్రశ్నార్థకం
- తల్లిదండ్రులదే కీలక పాత్ర.



**మంచిర్యాల,ఆగస్టు28(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ప్రవర్తిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు గురువు అంటే దైవంతో సమానం. కానీ నేడు అదే గురువులను దూషించడం, కొట్టడం, అవమానించడం వంటి సంఘటనలు సర్వసాధారణమయ్యాయి. కొన్ని చోట్ల విద్యార్థులు తోటి వారిపై దాడి చేయడం, ప్రేమ పేరుతో హత్యలు చేయడం, తల్లిదండ్రులను సైతం బెదిరించడం వంటి సంఘటనలు భయాన్ని పెంచుతున్నాయి. **ఏమిటీ మార్పు? కారణాలు ఏమిటి?** ఈ అనూహ్య మార్పుకు అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి:తల్లిదండ్రుల అతి గారాభం: నేటి తల్లిదండ్రులు తమ పిల్లలను అల్లారుముద్దుగా పెంచుతూ, క్రమశిక్షణను నిర్లక్ష్యం చేస్తున్నారు. చిన్నప్పటి నుండి వారికి "వద్దు" అని చెప్పడం నేర్చుకోలేకపోతున్నారు. ఇది పిల్లల్లో స్వీయ నియంత్రణ లేకపోవడానికి దారితీస్తోంది. **ర్యాంకుల పరుగు:** ప్రైవేట్ విద్యాసంస్థలు కేవలం ర్యాంకులు, మార్కులకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. డబ్బు, పేరు కోసం పోటీపడుతున్నాయి తప్ప, విద్యార్థులకు మానవ విలువలు, సామాజిక స్పృహ నేర్పించడం లేదు. గురువుల గౌరవం తగ్గడం: ఒకప్పుడు సమాజంలో గురువులకు ఉన్న గౌరవం ఇప్పుడు లేదు. తల్లిదండ్రులు పిల్లల ముందు గురువులను విమర్శించడం, వారిని నిందించడం వల్ల విద్యార్థులు గురువుల మాటను తేలికగా తీసుకుంటున్నారు. మందలించినందుకు ఏకంగా విద్యా సంస్థలకు వచ్చి గురువులతో వాగ్వాదానికి దిగుతున్నారు. **మానసిక సమస్యలు:** నిరంతరం చదువుల ఒత్తిడి, సెల్‌ఫోన్‌లకు బానిస కావడం, బయటి ప్రపంచంతో సంబంధాలు తగ్గిపోవడం వంటివి పిల్లల్లో మానసిక సమస్యలకు దారితీస్తున్నాయి. వాటిని గుర్తించి పరిష్కరించే వ్యవస్థ లేకపోవడం వల్ల ఈ సమస్యలు మరింత పెరుగుతున్నాయి. **సమాజం చేయాల్సిన పని ఏమిటి?** ఈ సమస్యకు పరిష్కారం కేవలం ఒకరిద్దరితో కాదు, అందరి సహకారంతోనే సాధ్యం. **తల్లిదండ్రుల పాత్ర:** తల్లిదండ్రులు తమ పిల్లలకు మార్కులతో పాటు సంస్కారం కూడా ముఖ్యమని గుర్తించాలి. గురువులను గౌరవించడం, వారి మాట వినడం వంటి విషయాలను నేర్పించాలి. అవసరమైతే కౌన్సిలింగ్ ఇవ్వడానికి వెనుకాడకూడదు. **ప్రభుత్వ చర్యలు:** విద్యాసంస్థల్లో మార్కులు, ర్యాంకులతో పాటు నైతిక విలువలు, మానవత్వం, సామాజిక స్పృహ వంటి అంశాలను సిలబస్‌లో చేర్చాలి. ప్రతి పాఠశాల, కళాశాలలో విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ, మానసిక నిపుణులను నియమించాలి. **భాషా పండితుల ప్రాధాన్యత:** విద్యార్థులకు మానవత్వం, మంచిచెడులను నేర్పించేందుకు భాషా పండితులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. వారు కేవలం సిలబస్ చెప్పేసి వెళ్ళిపోకుండా, విద్యార్థులతో సంభాషించేందుకు తగిన సమయం కేటాయించాలి. మొక్కై వంగనిది, మాను అయ్యాక వంగుతుందా? అన్న సామెతను గుర్తుంచుకోవాలి. చిన్నతనంలోనే వారికి మంచి చెడుల గురించి, మానవ సంబంధాల గురించి నేర్పించకపోతే, భవిష్యత్తులో వారు సమాజానికి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ఈ విషయాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మరియు ప్రభుత్వం అందరూ తీవ్రంగా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకోవాలి. లేకపోతే, సమాజంలో హింస పెరిగి, శాంతి భద్రతలు ప్రశ్నార్థకంగా మారతాయి. ఈ విషయంపై మీ ఆలోచనలు ఏమిటి? మీ అభిప్రాయాలను పంచుకోండి.

## చెరువులను, కాలువలను లో లెవెల్ వంతెన,కుంటలను నిత్యం గమనిస్తూ ఉండాలి


### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



**మహబూబాబాద్ జిల్లా, కురవి:ఆగస్టు 28(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం గురువారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, మండల ప్రత్యేక అధికారి ఎం. నరసింహస్వామి, స్థానిక తహసిల్దార్ విజయ, ఎంపీడీవో వీరబాబు, తదితర అధికారులతో కలిసి మండలంలోని నల్లెల గ్రామంలోని గ్రామ చెరువు, మోదుగుల గూడెం గ్రామ చెరువు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వర్ష సూచనల నేపథ్యంలో చెరువులను, కాలువలను, లో లెవెల్ వంతెన,కుంటలను నిత్యం గమనిస్తూ ఉండాలని, స్థానిక అధికారులు ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలని, సూచించారు, సంబంధిత ఇరిగేషన్ సిబ్బంది చెరువులకు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. మోదుగుల గూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లలకు రుచికరమైన వేడివేడి ఆహారాన్ని డైట్ మెనూ ప్రకారం అందించాలని, పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, నూతన టెక్నాలజీ ద్వారా విద్యా బోధనలు అందించాలని, సూచించారు. పాఠశాల ఆవరణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, మధ్యాహ్నం వెజ్ బిర్యానీ మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు, క్షేత్రస్థాయిలో అధికారులందరూ వసతి గృహాలు అంగన్వాడి కేంద్రాలు పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఏఈ నరేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి కుమార్, స్థానిక సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా విద్యా శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం

### నిర్వహించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు28 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి, స్పెషల్ అధికారులు కెజివీబీ, ప్రోగ్రాం అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధాన ఉపాధ్యాలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, తదితర సంబంధిత అధికారులతో విద్యా శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లా విద్యాశాఖ పరిధిలోనీ అంటే జడ్పీహెచ్ఎస్, యూపీహెచ్ఎస్, కేజీవీబీలు, (898) పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్దిని, విద్యార్థులు యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు విద్యా శాఖ తీసుకుంటున్న చర్యలు, కార్యక్రమాల వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, కాంప్లెక్స్ హెచ్ఎంలు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయుల ద్వారా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి, ఎఫ్ఆర్ఎస్, పిల్లల లెర్నింగ్ అభ్యసన సామర్థ్యాల పై ఫోకస్ చేయాలని, హాజరు శాతం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల పెంచాలని, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం సూచించిన ప్రకారం నాణ్యతగా అందించాలని, జిల్లాలోని పాఠశాలలో క్రీడా స్థలాలు ఉన్న చోట విద్యార్థులను క్రీడా లలో ప్రోత్సహించాలని సూచించారు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలలో ప్రభుత్వం కల్పించిన నూతల డిజిటల్ తరగతుల కార్యక్రమా లను, షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు,విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు, అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, సంతోష్, విజయ కుమారి, శ్రీరాములు, సతీష్, లచ్చిరాం, బాలాజీ, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## కందికొండ స్టేజి దగ్గర సోసైటీ వారి అధ్వర్యంలో సేల్ పాయింట్ 2 ఎర్పాటు చేయాలి...

- జిల్లా సహకార సోసైటి అధికారికి ప్రభుత్వ విప్.డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ అదేశం.



**సీరోలు ఆగస్టు 28(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం కాంపల్లి సోసైటీలో మందు బస్తాలు తెచ్చుకోవాలంటే కురవి మండలం సూధనపల్లి. కందికొండ. చింతపల్లి. కొత్తూరు గ్రామాలకు చెందిన రైతులు రానుపోను 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాంపల్లి ప్రయాణం చేయవలసి వస్తుందని. దాంతో పాటు రవాణా సౌకర్యం కూడా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని కావున కందికోండ స్టేజి దగ్గర కాంపల్లి సోసైటి అధ్వర్యంలో సేల్ పాయింట్ 2 ఎర్పాటు చేస్తే రైతులకు సౌకర్యవంతంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మలిశెట్టి వేణు జిల్లా సహకార అధికారి వెంకటేశ్వరరావు కు వినతిపత్రం సమర్పించి ప్రభుత్వ విప్. డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ తో పోన్ లో మాట్లాడించారు. తక్షణమే స్పందించిన జిల్లా సహకార అధికారి వారం రోజుల లోపు కందికోండ స్టేజి దగ్గర సేల్ పాయింట్ 2 ఎర్పాటు చేయాలని సిబ్బందికి అదేశాలు జారీ చేశారు. దాంతో సూధనపల్లి. కందికొండ. చింతపల్లి. కొత్తూరు గ్రామాల రైతులకు దూరభారం తగ్గిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## డోర్నకల్‌లో రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ ఆకస్మిక తనిఖీ



**మహబూబాబాద్ , ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ డోర్నకల్ మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, ఆసుపత్రి పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన చికిత్స అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం జరగరాదని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్, క్షయ–మలేరియా నిర్మూలన వంటి పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. "ఆరోగ్యం పరమధనం – ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం" అని ఆయన గుర్తు చేశారు. ఆరోగ్య కేంద్రం అనంతరం మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలను కూడా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ పరిశీలించి, సిబ్బంది సమయానికి హాజరై ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ డాక్టర్ రామచంద్రనాయక్





**మహబూబాబాద్ , ఆగస్టు 28 (పీసీడబ్ల్యు ప్రతినిధి):** డోర్నకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణలక్ష్మి – షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ –రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక వినూత్న పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా కళ్యాణలక్ష్మి – షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన ప్రతి అర్హ కుటుంబానికి అండగా నిలవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## 29 మంది బైండోవర్




**హన్మకొండ ఆగస్టు 28(పిసిడబ్ల్యు న్యూస్):** గణేష్ ఉత్సవాల సందర్భం గా ఏటువంటి అవాంచ నీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త గురించి వరంగల్ కమీషనర్ మరియు గౌరవ సుప్రీమ్ కోర్టు ఆధేశాల మేరకు డి.జె యజమానుల ను బైండోవర్ చేయడం జరిగింది. హసన్ పర్తి మండల పరిధిలో గల 29 మంది డి.జె యజమాని లను ముందు జాగ్రత్త చర్య ల్లో బాగంగా హసన్ పర్తి తహశీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బిఆర్ఎస్ యువ నాయకులు సాయి చరణ్ గౌడ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు బాలగోని సాయి చరణ్ గౌడ్ సూచించారు. ఆయన మాట్లాడుతూ భారీ గా కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు పొలాల్లోకి వెళ్తే విద్యుత్ తీగల పట్ల అప్రమత్తంగ ఉండాలి. సాఫ్ట్వేర్ కంపెనీలో డ్రైవర్లుగ పనిచేసే వారు వాహనాలను పరిమిత వేగంతో నడపాలి. నియోజకవర్గ ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని, దూరప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, అత్యవసర సహాయం కోసం 100 ఫోన్ చేయాలని ఒక ప్రకటనలో సూచించారు. ప్రతి ఒక్కరి ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమైనది. చిన్న జాగ్రత్తలతోనే పెద్ద ప్రమాదాలను నివారించవచ్చు" అని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# రియల్ హీరో బండి సంజయ్...

- నర్మాల గ్రామస్తుల ప్రాణాలను కాపాడారంటూ కొనియాడుతున్న ప్రజలు.
- వరదల్లో చిక్కుకున్నారని తెలిసిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన రక్షణ శాఖ మంత్రితో మాట్లాడిన బండి సంజయ్.
- బండి సంజయ్ విజప్తి మేరకు 4 ఆర్మీ హెలికాప్టర్లను పంపించిన రక్షణ శాఖ.
- నర్మాల వరదల్లో చిక్కుకున్న ఐదుగురు ప్రాణాలను కాపాడిన రెండు ఆర్మీ చాపర్లు.
- మరో రెండు హెలికాప్టర్లను సిరిసిల్ల జిల్లా కేంద్రానికి పంపిన అధికారులు.
- ముంపు బాధితులను ఆదుకునేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అప్రమత్తం చేసిన కేంద్ర మంత్రి.
- నిరంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడుతూ పరిస్థితిని వాకబు చేసిన బండి సంజయ్.
- వరదల్లో గలంతైన నాగం కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి.
- రూ లక్ష సాయం అందజేత.
- వరద బాధితులను పరామర్శించి వస్తుండగా నర్మాలలో ఎదురుపడిన మాజీమంత్రి కేటీఆర్.
- కేంద్ర మంత్రి వద్దకు వచ్చి అభివాదం చేసిన కేటీఆర్...









**సిరిసిల్ల జిల్లా,ఆగస్టు28(పీసీడబ్ల్యూ న్యూస్):** సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో వరదల్లో చిక్కుకుపోయిన (5) ఐదుగురు వ్యక్తులను కాపాడేందుకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిన్నటి నుండి చేసిన క్రుషి ఫలించింది. ఆర్మీ హెలికాప్టర్లను ప్రత్యేకంగా రప్పించి బాధితులను ఎయిర్ లిఫ్ట్ చేసి కాపాడారు. దీంతో ప్రాణభయంతో వరదల్లో చిక్కుకుని బిక్కుబిక్కుమంటున్న బాధితులు క్షేమంగా బయటకు రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు ఆర్మీ హెలికాప్టర్లు వస్తున్నాయనే సమాచారం అందుకున్న బండి సంజయ్ ఈరోజు మధ్యాహ్నం నర్మాలకు చేరుకోవడం, అప్పటికే ఆర్మీ హెలికాప్టర్లు బాధితులను బయటకు తీసుకురావడం చకచకా జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో నర్మాలకు కేంద్ర మంత్రి చేరుకోగానే క్షేమంగా బయటపడ్డ బాధితులు బండి సంజయ్ వద్దకు వచ్చి తమ ప్రాణాలను కాపాడినందుకు ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు నర్మాల గ్రామస్థులతోపాటు అక్కడికి వచ్చిన జనమంతా బండి సంజయ్ ను “రియల్ హీరో” అంటూ అభివర్ణించారు. వారందరికీ అభివాదం చేస్తూ నర్మాల శివారులో పొంగుతున్న పొర్లుతున్న వరద ప్రవాహాన్ని వీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు.మరోవైపు వరదల్లో గల్లంతైన నర్మాలకు చెందిన పంపుకాడి నాగయ్య నివాసానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ వెళ్లారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మనోధైర్యం కోల్పోవద్దని, అండగా ఉంటామని వారిని ఓదార్చారు. నాగం కుమారుడు సాయికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. ధైర్యంగా ఉండాలంటూ భరోసా ఇస్తూ ముందుకు కదిలారు. నిన్నటి నుండి రెస్క్యూ ఆపరేషన్లలో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది చేసిన క్రుషి మరువలేనిదన్నారు. నర్మాలలో రెస్క్యూ ఆపరేషన్ ను పర్యవేక్షిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దామోదర సింగ్ ను అభినందిస్తూ కేంద్ర మంత్రి శాలువాతో సన్మానించారు. అంతకుముందు బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ “భారీ వర్షాలు, వరదలతో ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. నర్మాల వరదల్లో బాదితులు చిక్కుకుపోయారని తెలిసిన వెంటనే కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కోరిన వెంటనే ఆర్మీ హెలికాప్టర్లను పంపారు. అయితే వాతావరణం అనుకూలించకపోవడంతో నిన్న రాలేకపోయాయి. ఈరోజు వర్షం కొద్దిసేపు తెరిపి ఇచ్చిన వెంటనే హెలికాప్టర్లు వచ్చి బాధితులను ఎయిర్ లిఫ్ట్ చేశారు. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హెూంమంత్రి అమిత్ షా లకు ధన్యవాదాలు. బాధితుల ప్రాణాలను కాపాడేందుకు నిన్నటి నుండి కష్టపడి పనిచేస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకించి ఆర్మీ చాపర్లను తెచ్చి బాధితుల ప్రాణాలు కాపాడిన రక్షణ శాఖ అధికారులకు అభినందనలు. ముఖ్యంగా ఎయిర్ కమాండర్ వీఎస్.శైని చేసిన క్రుషి అంతా ఇంతా కాదు. ఆయనకు హ్యాట్సాఫ్ చెబుతున్నా. ప్రస్తుతమున్న రెండు హెలికాప్టర్లతోపాటు అదనంగా మరో రెండు హెలికాప్టర్లు సిరిసిల్లకు వచ్చాయి. వరద బాధిత ప్రాంతాల్లోని ప్రజలను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ టైంలో దయచేసి రాజకీయాలు వద్దు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సరికాదు. బాధితులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో పూర్తిగా సమన్వయంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ముఖ్యమంత్రి, మంత్రులతో నిరంతరం మాట్లాడుతూ పరిస్థితిని అంచనా వేస్తున్నాం.” అని తెలిపారు.

**జిల్లా కలెక్టర్, ఎస్పీలకు హ్యాట్సాఫ్ చెప్పిన కేంద్ర మంత్రి** ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఎస్పీలను ప్రత్యేకంగా అభినందించారు. నర్మాలకు వచ్చిన కేంద్ర మంత్రిని జిల్లా కలెక్టర్, ఎస్పీ కలిసి పరిస్థితిని వివరిస్తూ తీసుకుంటున్న సహాయ చర్యలను వివరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ “జిల్లా కలెక్టర్, ఎస్పీ నిన్నటి నుండి కష్టపడి పనిచేస్తూనే ఉన్నారు. వీళ్లు లేకుంటే భయంతో బాధితులు ఏమైపోయేవారో. వాళ్లకు ఎప్పటికప్పుడు భరోసా ఇస్తూ వారికి అవసరమైన సాయం చేస్తూ ప్రాణాలు కాపాడిన వీరిద్దరికీ హ్యాట్సాఫ్”అని అభినందించారు.

**నర్మాలలో ఎదురపడ్డ కేటీఆర్** మరోవైపు నర్మాల బాధితులను పరామర్శించి కేంద్ర మంత్రి బండి సంజయ్ వెళుతుండగా మాజీ మంత్రి కేటీఆర్ ఎదురుపడ్డారు. బండి సంజయ్ ను చూడగానే ఆయన కాన్వాయ్ వద్దకు కేటీఆర్ వచ్చారు. వాహనం దిగి కేటీఆర్ వద్దకు వచ్చిన బండి సంజయ్ అభివాదం చేశారు. బాగున్నారా? అంటూ ఒకరికొకరు పలకరించుకున్నారు. కష్టపడుతున్నావంటూ కేటీఆర్ ఈ సందర్భంగా బండి సంజయ్ ను ఉద్దేశించి చెబుతూ నర్మాల బాధితులను పరామర్శించేదుకు కేటీఆర్ వెళ్లిపోయారు.

**నిన్నటి నుండి నిరంతరం నర్మాల బాధితులను కాపాడేందుకు సంజయ్ యత్నం** గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తోడు ఎగువనుండి ఊహించని విధంగా వరద నీరు రావడంతో నర్మాల వరదల్లో పిట్ల నర్సింహులు, ధ్యానబోయిన స్వామి, పిట్ల మహేశ్, పిట్ల స్వామి, జంగం స్వామి చిక్కుకుపోయారని సమాచారం వచ్చిన వెంటనే సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు ఫోన్ చేసి పరిస్థితిని వాకబు చేశారు. వరదల్లో చిక్కుకున్నందున వారిని కాపాడే పరిస్థితి లేదని, ఆర్మీ హెలికాప్టర్ సాయం కావాలని, అట్లాగే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని రంగంలోకి దించాలని కోరడంతో సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ వెంటనే కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ఫోన్ చేసి ఆర్మీ హెలికాప్టర్లను పంపించాలని కోరారు. బండి విజప్తికి అంగీకరించిన రాజ్ నాథ్ సింగ్ తక్షణమే ఆర్మీ హెలికాప్టర్లను పంపించాలని రక్షణ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన ఎయిర్ కమాండర్ వీఎస్.శైనీ, గ్రూప్ కెప్టెన్ హెచ్ సీ ఛటోపాధ్యాయ హకీంపేట నుండి నిన్న సాయంత్రమే హెలికాప్టర్లను పంపారు. అయితే కొద్దిదూరం వెళ్లిన 2 హెలికాప్టర్లు వాతావరణం అనుకూలించకపోవడంతో వెనుదిరిగాయి. అయితే బాధితులు అధైర్యపడొద్దని, వాతావరణం అనుకూలించిన వెంటనే హెలికాప్టర్లు నర్మాలకు వస్తాయని, ఎయిర్ లిఫ్ట్ చేస్తాయని భరోసా ఇచ్చారు.

## వర్షాలు, వరదలు తగ్గేవరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**లోతట్టుప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అన్ని ఏర్పాట్లు చేయాలి.**

**నీటి ప్రవాహానికి కొట్టుక పోయిన బ్రిడ్జిల వద్ద రవాణా కోసం తాత్కాలిక మరమత్తులు చేయాలి**

**గోదావరి పరివాహకప్రాంతాల ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి.**

**ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రక్షణ చర్యలు చేపడుతున్నాం**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




**ములుగు జిల్లా,ఆగస్టు28(పీసీడబ్ల్యూ న్యూస్):**జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వర్షాలు, వరదలు తగ్గేవరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు గ్రామప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం గోవిందరావు పేట మండలం ప్రాజెక్టు నగర్ గ్రామం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. అనంతరం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం జాతీయ రహదారి 163 జలగలంచ వద్ద వరద ప్రవాహాన్ని, మొండియాల తోగు వద్ద రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహానికి దెబ్బతిన్న జాతీయ రహదారి 163 ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో గోదావరినది వరదతో అదేవిధంగా జంపన్నవాగు వరదప్రవాహంతో పరిసర ప్రాంతాలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, వాగులు, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని, గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని, రెవెన్యూ, పోలీస్, నీటి పారుదలశాఖ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రధాన జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, గ్రామీణ రహదారులన్నీ క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని పంచాయతీ రాజ్ - అధికారులను ఆదేశించారు. వాహన రాకపోకలకు ఆటంకం కలుగకుండా, రహదారుల భద్రత, మరమ్మత్తుల తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్లలో గుంతలు ఉన్న చోట తాత్కాలిక మరమ్మత్తులు 48 గంటల్లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.చెరువు కట్టలు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని, నీరు సవ్యంగా కిందికి పారేలా మార్గాలు కల్పించాలని సూచించారు. జిల్లాలోని చెరువులు, వాగులు భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లే పరిస్థితి నెలకొంది, ప్రతి చెరువు కట్టవద్ద ఇంజనీర్లు, క్షేత్ర అధికారులు తనిఖీ చేయాలి. చెరువుల సమీప గ్రామాలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలి. చెరువుల కట్టలు, వాగులవద్ద ఇంజనీర్లు తనిఖీలు నిర్వహించి భద్రత చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు . ఇంటింటికీ తిరిగి ఇంటెన్సివ్ జ్వర సర్వేలు నిర్వహించి, సత్వర చికిత్సఅందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని ముఖ్యమైన మందులు అందుబాటులో ఉండేలాచూసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు నిశితంగా పర్యవేక్షణలో ఉండాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆశా వర్కర్లు రోజువారీగా తండాలను సందర్శించి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితుల నివేదికలను సమర్పించాలని తెలిపారు . గర్భిణీ స్త్రీలు ఎటువంటి ప్రమాద పరిస్థితిని ఎదుర్కోకుండా ముందస్తు వైద్య చర్యలు చేపట్టాలని ప్రతి కేసును నిశితంగా పర్యవేక్షించి, తల్లీబిడ్డల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను అన్నారు .మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీ ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వదలడం, దోమల మందు పిచికారి నిర్వహించడం తప్పనిసరి అని ఆదేశించారు. అన్ని లోతట్టు ప్రాంతాలు, మురుగు కాలువలను వెంటనే శుభ్రం చేయాలని తెలిపారు . వాహకాల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించ డానికి పారిశుధ్య చర్యలను బలోపేతం చేయాలన్నారు. పట్టణ , గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన రహదారులు, జంక్షన్లలో గుంతలను వెంటనే పూడ్చే చర్యలు చేపట్టాలి. త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల ఇంజనీరింగ్ విభాగం డి ఈ కుమార స్వామి, తహసిల్దార్ సృజన కుమార్, సురేష్ బాబు, ఎంపి డి ఓ మమత, సుమన వాణి, ఎంపి ఓ శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వినాయకుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా MDR ఫౌండేషన్ కో-ఫౌండర్, బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ వివిధ గణనాథ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకున్న ప్రిథ్వీరాజ్ అభయమివ్వు గణేశా అందరినీ చల్లగా చూడు వినాయకా!” అంటూ ప్రార్థించారు. గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను ఐకమత్యం, భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను సత్కరించారు. ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ వర్షాల కారణంగా మండపాల వద్ద కరెంట్ సమస్యలు లేదా ఇతర ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే అందరికీ గణేష్ చతుర్థి శుభాకాంక్షలు తెలిపారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి

● ప్రత్యేక పార్లమెంట్ సమావేశం నిర్వహించి రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలి ● టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,ఆగస్టు28(పీసీడబ్ల్యూ న్యూస్):** విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను బిజెపి అడ్డుకుంటుందని టీ పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బిజెపికి దమ్ముంటే వెంటనే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించి బీసీ బిల్లును ఆమోదించాలని, ఇండియా కూటమి పూర్తి మద్దతిస్తుందని ఆయన స్పష్టం చేశారు. వినాయక చవితి సందర్భంగా గాంధీభవన్ లో టీ పీసీసీ ప్రధాన కార్యదర్శులు నాగభూషణం,కొమరయ్య, ఉపాధ్యక్షుడు సురేష్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నెల రోజులపాటు పార్లమెంటు సమావేశాలు జరిగితే రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, మిగతా బీజేపీ ఎంపీలు ప్రధానిని కలిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశాల్ని ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. బిజెపి నేతలకు బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడానికి బిజెపి రకరకాల కుట్రలు చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద ఉందని వెంటనే ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపికి బీసీలు సరైన రీతిలో గుణపాఠం చెబుతారని, బిజెపి బీఆర్ఎస్ పార్టీలను వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బొంద పెడతారని ఆయన హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని, విజయమే లక్ష్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రి వేడుకలు ప్రశాంతంగా ముగియడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. మండప నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

# బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై అవగాహన, సూచనలు



**జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి.**

**క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 ప్రకారం మరియు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ -2016 ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యందే పూర్తి భాధ్యత**

**పెద్దపల్లి ఆగస్టు 28 (పిసిడబ్ల్యూన్యూస్):** పెద్దపల్లి, మంథని, ధర్మారం మరియు సుల్తానాబాద్ ఏరియాలో నిర్వహించుచున్న ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్స్, డెంటల్ క్లినిక్స్, ల్యాబ్ లు, డయాగ్నోస్టిక్, ఇమేజింగ్ సెంటర్ లకు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కార్యక్రమంను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము లోని సమావేశ మందిరం లో నిర్వహించామని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి గారు అన్నారు. ఆసుపత్రులలో బయో జీవ వ్యర్థాల నిర్వహణ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 ప్రకారం మరియు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ - 2016 ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యందే పూర్తి భాధ్యత అని అన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి పొందిన వెంకట రమణ ఇన్సినిరేటర్ ఏజెన్సీ ద్వారా ఈ వ్యర్థాలను డిస్పోజ్ చేయాలి అని అన్నారు. ఇందుకు రెడ్, బ్లూ, ఎల్లో రంగుగల బిన్ లను వాడాలి, వీటితో పాటు పంక్చర్ ప్రూఫ్ కంటైనర్లను కూడా నిడిల్స్, పగిలిన ఇంజక్షన్ గాజు ముక్కలు వేయుటకు వాడాలి అని అన్నారు. ఏజెన్సి మరియు ఆసుపత్రుల యజమాన్యంల ఫీడ్ బ్యాక్ తీసుకొని గ్యాప్ లను గుర్తించి ఏజెన్సికి మరియు యజమాన్యానికి సూచనలు చేశారు. ఏజెన్సీ తో టై అప్ రిజిస్ట్రేషన్ గడువు మూడు నెలల ముందే ఫీజు చెల్లించి రిన్యూవల్ చేసుకోవాలి అని అన్నారు. ఏయే రోజులలో ఈ వ్యర్థాలను ఏజెన్సీ వారు సేకరించే వివరాలు నమోదు చేయుటకు ఆసుపత్రి యాజమాన్యం లాగ్ బుక్ నిర్వ హించాలి అని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది మారినప్పుడు వారి వివరాలు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంనకు తెలియజేయాలి అని అన్నారు. కొత్తగా వచ్చిన సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి అని అన్నారు. ఏజెన్సి వాహానాలను ట్రాక్ చేయుటకు జి పి ఎస్ ట్రాకింగ్ వివరాలు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారికి ఇవ్వాలని ఏజెన్సీ వారిని కోరారు. డాక్టర్లు వారి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి అని అన్నారు. ఆసుపత్రిలో ఎక్కడైతే బయో వ్యర్థం ఉత్పత్తి అవుతుందో అక్కడనే సెగ్రిగేషన్ చేసి (వేరుపరచి) ఈ వ్యర్థాలను ఆయా కలర్ కోడెడ్ బిన్ లలో వేయాలి అని అన్నారు. ఈ బయో మెడికల్ వ్యర్థాలను మున్సిపల్ బిన్ లలో వేయకూడదు అని అన్నారు. అలా వేసినచో మున్సిపల్ సిబ్బందికి, ప్రజలకు ఇన్ఫెక్షన్ సోకే అవకాశాలు ఉంటాయి. ఇలా ఎవరైనా చేసిన యెడల వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. వెంకటరమణ ఇన్సినరేటర్స్ ఏజెన్సీ నుండి పాల్గొన్న సతీష్ మరియు సిబ్బంది బయో మెడికల్ వ్యర్థాలను ఎలా వేరు చేయాలో వారికి వివారించారు. **బయో మెడికల్ వ్యర్థాలను వేరుపరుచుట:-** బయోమెడికల్ వెస్ట్ ను తగ్గించు కొనుటకు మరియు చక్కగా నిర్వహించుటకు ముఖ్యంగా చేయవలసినది. వ్యర్థాలను గుర్తించడము మరియు వేరుచేయుటము. బయోమెడికల్ వ్యర్థాలను గుర్తించబడిన రంగు సంచులలోనూ మరియు డబ్బాలలోనూ వేరువేరుగా విడదీయుట బయోమెడికల్ వ్యార్థాల నిర్వహణలో చాల ముఖ్యమైన భాగం. ఈ వ్యర్థాలను వేరుచేయుట మరియు వివిధ రంగులతో గుర్తించిన డబ్బాలలో వేయుటము కేంద్ర కాలుష్య నియంత్రణా మండలి నిబంధనలను అనుసరించి ఈ క్రింది తెలియచేసిన విధంగా వేరుచేసి నాశనం చేయాలి. పసుపు :-మానవ అవశేషాల వ్యర్థాలు:- (ఆపరేషన్ జరిగేటప్పుడు తీసేసిన భాగాలు, చీము, గడ్డలు, ప్లాసెంటా, నిర్మూలించబడిన పిండము మొదలైనవి), అంటురోగాలకు కారణమయ్యే వ్యర్థాలు:- (దూది, గాజుగుడ్డ, బ్యాండేజ్లు, అతికించే ప్లాస్టర్లు. రక్తం, చీము, మూత్రము మరియు ఇతర ద్రావకాలతో తడిసిన / తగిలినవి). కాలం చెల్లిన మందులు, మిగిలిన మందులు, ఇతర రసాయన వ్యర్థాలు వేయాలి. బ్లడ్ బ్యాగులు, ల్యాబ్ కల్చర్, స్పెసిమన్స్ మొదలగునవి. **ఎరుపు:-** ఐ.వి. సెట్స్, ఐ.వి. బాటిల్స్, సిరంజిలు (సూదులు లేకుండా), ఫోలిస్ కాథటర్, నాసో - గాస్ట్రిక్ గొట్టము, ఆస్పిరేషన్ గొట్టము, చేతి తొడుగులు, అన్ని రకముల ప్లాస్టిక్, రబ్బర్ మొదలగునవి. **నీలం :-** వాడిన మెడిసిన్ వయల్స్ మరియు ఆంపుల్స్ మెటాలిక్ బాడీ ఇంప్లాంట్స్ మొదలగునవి. తెల్లని మరియు రంధ్రముపడని డబ్బా:- పదునైనవి ఆపరేషన్ చేసేటప్పుడు వాడి పారేసే సూదులు, బ్లేడ్లు, బటర్ సూదులు, లాన్సెట్స్ మొదలగునవి. 1% సోడియం హైపోక్లోరైట్ ద్రావణం నిండి ఉంచాలి. **బయోమెడికల్ వ్యర్థాల సేకరణ:-** నర్సింగ్ సిబ్బంది వ్యర్థపదార్థాల కవరు 3/4 వంతు వరకు నిండి తర్వాత గట్టిగా కట్టెటట్లు చర్యతీసుకోవాలి. పదునైన వ్యర్థాలు వుంచే డబ్బాలను వ్యర్థాలు పారవేసిన తరువాత తిరిగి ఉపయోగించుకోవచ్చును. వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశాలలో ఎక్కువ వ్యర్థాలు నిల్వ కాకుండ చూసుకోవాలి. డబ్బాలలో వ్యర్థాలను పారవేసిన తర్వాత తిరిగి అదే రంగు గల కవరులను డబ్బాలలో అమర్చుకోవాలి. బయోమెడికల్ వేస్ట్ నిల్వచేయునప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు:- నిల్వ ఉంచే ప్రదేశం తప్పనిసరిగా చొరబడటానికి వీలులేని విధంగా, మురుగునీటిని బయటకు పంపేవ్యవస్థతో గట్టినేలను కలిగి ఉండి, సులువుగా శుభ్రపరుచుటకు మరియు అంటు రోగాలు వ్యాప్తిచెందకుండా ఉండాలి. ఈ ప్రదేశానికి సరైన నీటి వసతి కలిగి ఉండి శుభ్రము చేయుటకు అనుకూలంగా ఉండాలి. ఇతరులు, జంతువులు, కీటకాలు, పక్షులు రాకుండా ఈ గదిని తాళంవేసి ఉంచాలి. ఈ గది వ్యర్థాలు సేకరించే వాహనాలు రావడానికి అనుకూలంగా ఉండాలి. ఈ గదికి సూర్యకాంతి సోకకుండా ఉండాలి. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, మంథని, ధర్మారం మరియు సుల్తానాబాద్ ఏరియాలోని ఆసుపత్రులు, క్లినిక్ లు, ల్యాబ్ లు, డెంటల్ క్లినిక్ లు మరియు స్కానింగ్ కేంద్రాల డాక్టర్స్, యాజమాన్యం, సిబ్బంది మరియు వెంకటరమణ ఇన్సినరేటర్స్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టడం సరి కాదు

- **మండల అధ్యక్షుడు బండి రజని కుమార్**



**హన్మకొండ ఆగస్టు 28(పిసిడబ్ల్యు న్యూస్):** యూరియా కొరత పై బి ఆర్ ఎస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రజని కుమార్ మాట్లాడు తూ రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన ఎవుసం.. బాగు పడదు అన్నట్లు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ సర్కార్ చోద్యం చేస్తుంది యూరియ కోసం చెప్పులు, పాసు బుక్కులు క్యూలైన్ లో పెట్టి మహిళా రైతులు ఎండలో నిలబడి తెలంగాణ రైతులకు దుస్థితిని చూపిస్తుంది. యూరియా కొరత లేదంటూ ప్రకటనలు ఇస్తూ రైతుల ముందు ఇంకా ప్రభుత్వంపై చులకన భావం ఏర్పడే విధంగా చేస్తున్నారు. ఏ ప్రభుత్వమై నా ఎవరితో పెట్టుకున్న పర్వాలేదు కానీ రైతులతో పెట్టుకోవద్దు. వారిని ఇబ్బంది పెట్టిన నష్టం జరుగుతుంది. బస్తా యూరియా కోసం ఎన్నో పాట్లు పడుతున్నారు.కేసిఆర్ ముందే చెప్పారు మోసపోతే గోస పడతామని. అలానే రైతులకు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 66 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, హన్మకొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్టరీ బాబు, మండల యూత్ అధ్యక్షుడు మేక భగవాన్ రెడ్డి, మేకల శ్రావణ్ కుమార్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా జిల్లాకు రెడ్ అలర్ట్.. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు**
- **పొంగిపోర్లే, వాగులు, వంకలను చూడటానికి వెళ్లకూడదు**
- **దాటడానికి ప్రయత్నించకూడదు**
- **మహబూబ్ సాగర్ చెర్వు, ఊబ చెరువుల వద్ద నీటి మట్టాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ**
- **భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచనలు**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కుండపోతగ కురుస్తున్న వర్షాల దృష్ట్యా వాగులు, వంకలు, పొంగి పొర్లుతున్నాయని, ఎగువప్రాంతాల నుండి వచ్చే వరద ప్రవాహం వలన ఆనకట్టల వద్ద ప్రమాద స్థాయిని పర్యాయవేక్షించడానికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గురువారం సంగారెడ్డి శివారులోని మహబూబ్ సాగర్ చెర్వు, సదాశివపేట శివారులోని ఊబ చెరువులను సందర్శించడం జరిగింది. చెరువుల వద్ద నీటి మట్టాన్ని పరిశీలించి, వరద ప్రవాహం వలన అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ఏవైన గ్రామాలకు ప్రమాదం ఉంద అని, ఇరిగేషన్ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. పొంగిపోర్లే వాగులను చూడటానికి, దాటడానికి ఎవ్వరూ రాకుండా ప్రమాద సూచిక బోర్డు లను ఏర్పాటు చేయించాలని, ప్రమాద అంచున బ్రిడ్జ్ ల వద్ద బందోబస్తు ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. శిథిలావస్తాలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండరాదని, నీళ్ళలో ఉన్న కరెంట్ పోల్స్ దగ్గర నుండి వెళ్లారాదని అన్నారు. రైతులు తడి చేతులతో బోర్ మోటార్ స్టార్టర్ లను ముట్టుకోవద్దని అన్నారు. పొంగిపోర్లే వాగులు, వంకలను చూడటానికి, దాటడానికి ప్రయత్నించకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగటానికి అవకాశం ఉంటుందని అన్నారు. వినాయక మండపాల వద్ద షాక్ సర్క్యూట్ కాకుండా నాణ్యమైన ఎలెక్ట్రిక్ వైర్ కనెక్షన్ ఉండేలా చూడాలని, అత్యవసర సమయాలలో డైల్ 100 లేదా సమీప పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఈ పర్యటనలో ఎస్పీ వెంబడి సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఆర్.డి.ఓ రవీందర్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, సదాశివపేట మున్సిపల్ కమిషనర్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యూరియా సరఫరాపై కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాన్ని మానుకోవాలి

- **దమ్ముంటే లెక్కలతో బహిరంగ చర్చకు రండి**
- **పాలకులు పొంతన లేని మాటలతో రైతులను ఇకనైనా ఆగం చేయకండి**
- **రైతులు కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగకుండా తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయి**
- **బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ నర్సంపేట**



**ఖానాపూరం, ఆగష్టు 28,(పిసిడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలోని అన్ని గ్రామాలలో యూరియా సరఫరా కొరత విషయాలపై మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్పందించారు. గొప్పలు చెప్పుకొని ఊక దంపుడు మాటలు మాట్లాడే కాంగ్రెస్ నాయకులారా గత సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వరకు సరఫరా చేసిన యూరియా బస్తాలు, 33361. ఈ సీజన్లో ఈరోజు వరకు రైతులకు అందించిన యూరియా 29304 బస్తాలు. గత సీజన్ తో పోలిస్తే ఇప్పటివరకు 4057 బస్తాలు తక్కువ అందచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. కానీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఒకరోజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒకరోజు ప్రెస్ మీట్ లు పెట్టి అబద్ధపు ప్రచారాలను చేస్తూ రైతులను గందరగోళం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటారు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దేశంలోనే యూరియా కొరత ఉందని పత్రిక ముఖంగా తెలియజేస్తారు, కానీ విచిత్రంగా స్థానిక నాయకులు పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీల ఒత్తిడికి తలోగ్గిన బిజెపి ప్రభుత్వం యూరియా రాష్ట్రానికి కేటాయించిందని స్టేట్మెంట్ ఇస్తారు. దీనిని బట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై ఉన్న కపటం నాటకం బయట పడింది. మండల ఏవో ని సంప్రదిస్తే విచిత్రంగా ఇంకా 50% యూరియా అవసరముందని తెలియజేస్తూ నానో యూరియాని వాడాలని చూసిస్తాడు. ఇలాంటి పొంతన లేని మాటలతో రైతులను గందరగోలాన్ని సృష్టిస్తూ, పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా రైతుల నోట్లో మన్ను కొట్టాలని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రకటనలు. నేను ఒకటే సవాల్ విసురుతున్న దమ్ముందా కాంగ్రెస్ మండల నాయకులకు, రైతుల మధ్యలో రైతుల ముందు చర్చకు సిద్ధమా? తేదీ, సమయం, స్థలం, మీరే చెప్పండి నేను చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు.

# ప్రజలపై భారాలు పెంచడానికే కేంద్ర విద్యుత్తు చట్టం

- **బషీర్ బాగ్ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు**
- **ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**





**నర్సంపేట ఆగష్టు 28, (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యుత్ రంగాన్ని ప్రైవేటుకరించి ప్రజలపై భారాలు మోపేందుకే నూతన కేంద్ర విద్యుత్ చట్టాన్ని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రజా వ్యతిరేక నూతన కేంద్ర విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఎంసిపిఐ (యు) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలోని స్థానిక ఓంకార్ భవన్ లో విద్యుత్ పోరాట అమరవీరులు రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ల 25వ వర్ధంతి డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యుత్తు రంగాన్ని కేంద్రం పరిధిలోకి తీసుకువచ్చి నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని పార్లమెంట్లు ప్రవేశపెట్టిందని ఈ క్రమంలో స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమవుతున్నారని తమ ఇష్టానుసారంగా కరెంటు చార్జీలను పెంచేందుకు పూనుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతు సంఘాలు కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని నిరసిస్తూ ఉద్యమాలు చేస్తున్న మోడీ ప్రభుత్వానికి కనీస చలనం కలగకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు విధానాలకు లోబడి డిస్కాం లుగా విడగొట్టి ప్రైవేటీకరించేందుకు పూనుకుంటే వామపక్ష పార్టీలు ప్రజలు పెద్ద ఎత్తున పోరాడినారని ఈ క్రమంలో చలో అసెంబ్లీకి పిలుపునిస్తే లక్షలాదిమంది పోరాటంలో పాల్గొన్నారని అప్పటి ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి లాఠీలను తూటాలను తుపాకులను ఉపయోగించి రామకృష్ణ విష్ణువర్ధన్ బాలస్వామి ప్రాణాలను బలి కొన్నారని వందలాది మందికి గాయాలయ్యాయని పేర్కొన్నారు ఆ విద్యుత్ పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వం ఆ తర్వాత జరిగే ఎన్నికల్లో ఘోరంగా ఓటమిపాలైందని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన పాలకులు విద్యుత్ చార్జీల జోలికి రాలేదని అదే గుణపాఠం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తప్పదని ఇప్పటికైనా కేంద్రం తీసుకువచ్చిన నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు వంగళ రాధసుద జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం డివిజన్ నాయకులు కర్నే సాంబయ్య భైరబోయిన నరసయ్య గడ్డం స్వరూప గుర్రం రవి గణిపాక బిందు కందికొండ సాంబయ్య అజయ్ విజయ లక్ష్మి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.